
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 17, నవంబర్ 2024
16 పేజీలు



## గ్రూప్-3 పరీక్షకు సర్వం సిద్ధం



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



# సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

**పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం...**

2 లో..

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:** ఈనెల 19 మంగళవారం రోజున వరంగల్ నగర పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యం లో సభా స్థలి ప్రాంతాన్ని రాష్ట్ర మంత్రులు శ్రీమతి కొండ సురేఖ దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఏర్పాట్లకు సంబంధించి గ్రౌండ్ ఆవరణను కలియ తిరిగి పరిశీలించిన మంత్రులు ఏర్పాట్లకు సంబంధించిన మ్యాపును పరిశీలించి ఇలాంటి లోటుపాట్లు లేకుండా సభకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు ఉండాలన్నారు.





2 లో..

# బుగులోని కోలాహలం

**కొనసాగుతున్న వెంకటేశ్వర స్వామి జాతర**

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**మొక్కులు సమర్పించిన ప్రముఖులు**

**వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి**

**జాతర ప్రాంగణంలో భక్తుల విడిది బంధుమిత్రులతో కలిసి విందులు వినోదాలు**

రేగొండ,ప్రభాతవార్త: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేగొండ మండలం తిరుమలగిరి శివారులో జరుగుతున్న బగులోని వెంకటేశ్వరస్వామి జాతర భక్తులతో కొలహాలంగా మారింది. శనివారం జాతరలో స్వామివారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించారు. భక్తులు భారీగా తరలిరావడంతో జాతర ఆవరణమంతా భక్తి భావంతో ఉప్పొంగి భక్తుల గోవింద నామస్మరణంతో గుట్ట మార్మోగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గుట్టపై కొలువుదీరిన...

**సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది...!**

**జిల్లాలో మీసేవా నిర్వాహకుల పరంపర**

**సెంటర్ ఒచోట.. నిర్వర్తించేది మరోచోట..!**

**మీ సేవా సెంటర్‌లలో గోల్‌మాల్?**

**చోద్యం చూస్తున్న సంభంధిత అధికార యంత్రాంగం**

**చర్యలు మాత్రం శూన్యమంటున్న ప్రజలు**

# ఎవరు తిరుగబడినా మేం భయపడేది లేదు..



2 లో..



2 లో..

# విద్యార్థుల భవిష్యత్ అధ్యాపకుల పైనే..

**రూ. 3.25 కోట్లతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు శంఖుస్థాపన చేసిన మంత్రి పొన్నం**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ జూనియర్ కళాశాల నూతన భవనానికి 3.25 కోట్లతో శంఖు స్థాపన చేసిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి ఈ సందర్భంగా మాట్లాడారు వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకుల పైననే..

# ఎవరు తిరుగబడినా మేం భయపడేది లేదు..

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంటేనే వివాదాలకు నెలవు. రాష్ట్రంలో రెవెన్యూ సేవలకు వీలుగా సౌలభ్యంగా ఉండేదుకు వివిధ సర్టిఫికెట్‌లతో పాటు రిజిస్ట్రేషన్‌ల స్లాట్ బుకింగ్స్ మరియు నాలా కన్వర్షన్ తదితరర సేవల నిమిత్తంమై మీ సేవా కేంద్రాలను ఆయా మండలకేంద్రాలు, గ్రామాల్లో నిర్వహిస్తే వారు మాత్రం ఎక్కడ అగుపిస్తే అక్కడ సెంటర్‌లు తెరుచుకొని సంబంధిత ప్రజలు, రైతులను ఆగమాగం చేస్తన్న వైఖరి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటు చేసుకోవడం గమనార్హం. అనుమతులు ఓ చోట సెంటర్ ఓపెన్ చేయడం ఓ చోట జరుగుతుంది. ఇది ఏంటని ప్రశ్నించిన ప్రజలు, రైతుల పట్ల సంబంధిత వ్యక్తులు మీ దిక్కున్న చోట చెప్పుకోండి అనడం గమనార్హం. ఇలాంటి విషయాల్లో చాలా మంది వ్యక్తులు, ప్రజలు, రైతులు ఏం చేయాలో పాలుపోక ఉంటున్నారు. ధరల నిబంధన ఓ లెక్క వారి స్ట్రాటజీ ఓ లెక్కన ఉంటుంది. అసలు మీ సేవా అంటేనే మా సుట్టం అన్నట్లు కొంతమంది నిర్వాహకులు అమాయక రైతులు, ప్రజల వద్ద నుండి నిలువు దోపిడి చేస్తు వైనం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకోవడం గమనార్హం. ఇటీవల మీసేవాకు సంబంధించిన జిల్లా మేనేజర్ మీ సేవలకు సంబంధించిన కొత్త సమస్యలు, సాఫ్ట్‌వేర్ సమస్యల కోసం అప్‌డేట్ గురించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టర్ సంబంధిత కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. అందులో విధివిధానాలు నూతన అప్లికేషన్‌లకు సంబంధం శచిన జిల్లా మేనేజర్‌వివరించినట్లు సమాచారం. కానీ నిబంధనలను మాత్రం తగ్గేదేలే అన్నట్లు జిల్లాలోని కొన్ని మండలాలు, గ్రామాల మీ సేవా నిర్వాహకులు వారి విధానాలను తుంగలో తొక్కినట్లు అపహస్యం చేయడం వెనుక ఆంతర్యం ఏంటో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా, మండలాల సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సంబంధిత ఇల్లీగల్ నిర్వాహకులపై చర్యలు చేపట్టి వారి నిర్వాహణకు సంబంధించిన మీసేవాలను తక్షణమే రద్దు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# బుగులోని కోలాహలం







మొదటిపేజీ తరువాయి

వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగ, పద్మావతి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు కుర్మాచలం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి వెలుగుల్లో స్వామివారి దర్శనానికి భక్తులు రాత్రి పగలు తేడా లేకుండా బారులు తీరుతున్నారు. కోరిన కోరికలు నెరవేడాలని భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించారు. గండ దీపంలో నూనె పోసి దీపారాధన చేశారు. కార్తీకదీపల నడుమ బుగులోని గుట్టలు కళకళలాడాయి. తమ పిల్ల పాపలను చల్లంగా చూడాలని వేడుకుంటూ కోళ్లను, మేకలను బలి ఇచ్చి బంధుమిత్రులతో కలిసి విందు భోజనాలు ఆరగించారు. జాతరకు తరలివచ్చిన భక్తులు ముందుగా ఇప్పచెట్టు చుట్టూ ప్రదక్షిణాలు చేసి జాతర ప్రాంగణంలో విడిది చేశారు. జాతర ప్రాంగణంలో ఉన్న గుండంలో స్నానాలను ఆచరించి గుట్ట కింద ఉన్న శివాలయంలో మొక్కులు సమర్పించారు అనంతరం మెట్ల ద్వారా గుట్ట పైకి చేరుకొని స్వామివారికి మొక్కులు సమర్పించారు. మండలంలోని గ్రామాల్లో నుంచి కాకుండా ములుగు, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, హుజురాబాద్, మంథని, హైదరాబాద్, కరీంనగర్, ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించుకున్నారు.

## మొక్కులు సమర్పించుకున్న ప్రముఖులు

బుగులోని వెంకటేశ్వర స్వామి కి తెలంగాణ తొలి శాసనసభాపతి , ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు విచ్చేసిన మధుసూదనాచారికి ఆయన అభిమానులు బిఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మధుసూదనాచారి గుట్ట కిందనున్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెట్ల వద్దనున్న స్వామి వారి పాదాలకు మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా జాతరలో భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెరాస హయంలో జాతరలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు, వారి తనయులు సాంబారి సాయికుమార్, కిరణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి దంపతులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## వైద్య శిబిరాన్ని పరిశీలించిన డిఎం అండ్ హెచ్ఓ

జాతరలో వైద్యాధికారిని డాక్టర్ హిమా బిందు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరలో భక్తులకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 302 మందికి వైద్యసేవలు అందించారని తెలిపారు. ఇందులో భాగంగా 23 మంది జ్వరపీడితుల నుండి రక్త నమోనాలు సేకరించడం జరిగిందన్నారు. వైద్యపరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు.

## జాతర కమిటీ ఏర్పాట్లలో నిమగ్నం

జాతరలో మొదటి రోజు భక్తులు ఇబ్బంది పడడంతో జాతర కమిటీ ఏర్పాటు చేయడంలో నిమగ్నమయ్యారు. రోడ్లపై వాటర్ ట్యాంకర్లతో నీళ్లు చల్లించారు. అయినప్పటికీ స్నాన గుండాలలో మురుగునీరే దర్శనం ఇచ్చింది. దీంతో భక్తులు స్నానాలు ఆచరించకుండానే ఆ మురుకు నీళ్లు పైన చల్లుకొని దైవ దర్శనానికి వెళ్లారు. అక్కడక్కడ కొన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ఏర్పాట్లలో విఫలమయ్యాయినని వారికి వారే చర్చించుకున్నారు. గుట్ట పైకి వెళ్లే దారిలో జాతర కమిటీ సభ్యులు కూడా ఉండి క్యూలైన్లను సెట్ చేశారు. జాతర చైర్మన్ రెంటాల వెంకటస్వామి, ఈవోఓ బిల్లా శ్రీనివాస్, ధర్మకర్తలు బిక్షపతి, సుంకు అనిత, రాజేందర్, శివ, ఆకుతోట తిరుపతి, సుంకరి శ్రీధర్, నిమ్మల విజేందర్, గంగుల రమణారెడ్డి, పల్నాటి శ్రీనివాస్, మాచర్ల రవి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలించారు.

## జాతరలో అడుగడుగున పోలీసుల సేవలు

అడుగడుగునా పోలీస్ సేవలు కనిపించాయి. భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ఆదేశాల మేరకు చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్, జాతరలో 120 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. జాతరలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టారు.







## సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లను
# పరిశీలించిన మంత్రులు





మొదటిపేజీ తరువాయి

సభ ప్రాంగణంలో డ్వాక్రా ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఇందిరా మహిళా శక్తికి సంబంధించిన క్యాంటీన్ ఏర్పాట్లను ఈ సందర్భం గా మంత్రులు పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు ఐ అండ్ పి ఆర్ కమిషనర్ డాక్టర్ హరీష్ వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కేఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద ప్రావీణ్య బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ అధ్యాపకుల పైనే..

మొదటిపేజీ తరువాయి

ఉందని విద్యార్థులకు కాస్మోటిక్ మెస్ స్ ఛార్జీలు కూడా పెంచి వారి యొక్క విద్య విధానాన్ని పెంచడం కోసం పలు సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశామని అన్నారు. వారికి విద్య అందించడం కోసం ముందు ముందు రాబోయే రోజుల్లో మరిన్ని అధ్యాపకుల పోస్టులను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా అన్నారు తెలంగాణలో 1029 గురుకులాలు మూడు వేలకు పైగా ఎస్సీ, బీసీ మైనార్టీల పాఠశాలలు తోపాటు కస్తూర్బా గాంధీ హాస్టల్లో ఉన్నాయని పాఠశాలలతో పాటు గురుకులాలు సంక్షేమ హాస్టల్లో మరిన్ని సౌకర్యాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వము విద్యార్థులపై దృష్టి సారించిందని ప్రతి ఒక్క అధ్యాపకులు పిల్లలపై దృష్టి సారించి విద్యా విధానం పట్ల మెరుగుపరచాలని ఈ సందర్భంగా అన్నారు పాఠశాల ఆవరణలో మునగ ,జామ , చింత చెట్టు ,కరివేపాకు లాంటి చెట్లను నాటాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, తోపాటు మండల ప్రత్యేక అధికారి , ఎంపిడిఓ , ఎమ్మార్వో , ఎంఈఓ ఇతర ముఖ్య అధికారులు, హాజరు కాగా పాఠశాల ప్రిన్సిపాల్ అనితాదేవి అధ్యాపకులు హాజరుకాగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి సంతాజీ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్ గోలి రాజేశ్వరరావు శనిగరం వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిస్సింటి సుస్మ రెడ్డి డాక్టర్ రమేష్ గౌరె మహేందర్ గూడెల్లి నవీన్ కుమార్.అక్తర్ అలీ అంబాల శ్రీకాంత్.శీలం అనిల్ కుమార్ పాల్గొన్నారు..

## నల్గొండ మెడికల్ కాలేజీలో
# ర్యాగింగ్ కలకలం

### ఐదుగురు విద్యార్థులు సస్పెండ్

నల్లగొండ నవంబర్ 16 ప్రభాతవార్త

నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మేడారం భక్తులకు మెరుగైన సేవలందిస్తాం ...!

**పనులు ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు**

**భక్తులకు తగినట్లుగా సౌకర్యాలుంటాయి**

**విడిది గృహాల పరిశీలన,అందుబాటులోకి**

**జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు వెల్లడి**



తాడ్వాయి, నవంబర్ 16, ప్రభాతవార్త:

మెరుగైన సేవలందిస్తామని జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ అన్నారు. మేడారం లో భక్తులకు కేటాయించిన విడిధి గృహాలను సందర్శించారు. భక్తులు ప్రతి రోజు బాగా వస్తున్నందున వీటిని శుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు చేపట్టి వాడకంలోకి తెస్తున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కె. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కూలీలను పిలిచి ప్రస్తుతం పని చేసిన డబ్బులతో పాటు గతంలో ఫెండింగ్‌లో ఉన్న వేతనాలను కూడా విడుదల చేశామని తెలిపారు.కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో జరిగిన లోటు పాట్లను అధిగమించేందుకు ఈ సారి మాత్రం వారికి ఎలాంటి బాకీలు లేమన్నారు. భక్తులకు తగినట్లుగా విడిధి గృహాల వద్ద త్రాగునీటిని ఎల్లవేళలా ఉంచుతారని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులు ఎల్లప్పుడు వచ్చి పోతూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తారని తెలిపారు. భక్తులు ఇబ్బందులు పడకుండాక కార్యదర్శి అందుబాటులో ఉండి పనులు పర్యవేక్షిస్తారని తెలిపారు. మినీ జాతర సమీపిస్తున్నందున భక్తుల రద్దీ పెరుగుతుందని తెలిపారు. కారోబార్‌న నారాయణ, జీపి కార్మికులు తదితరులు ఉన్నారు. విడిది గృహాలే కాకుండా భక్తులు తిరిగే ప్రాంతాల్లో సైతం పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.

# నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




నిరుపేదలు పొట్టకూటి కోసం నానా కష్టాలు పడుతున్న తరుణంలోనే అనారోగ్య సమస్యలు సంబవించి మరింత బాధలకు గురి చేస్తాయని, అటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా అందజేశారు. చర్ల, వాజేడు మండలాలకు చెందిన రాముకు రూ.15వేలు, శ్రీనుబాబుకు రూ.17,500లు, వంశీకృష్ణకు రూ.60వేలు మంజూరు అయినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల నాయకులు రత్నం రమాకాంత్, అరికెల తిరుపతిరావు, ఎం.డీ.నవాబ్, నాగేంద్ర, వెంకట్, సరియం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్రాంత శ్రామికులు జర్నలిస్టులు

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అవిశ్రాంత శ్రామికులు జర్నలిస్టులు అని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఉద్ఘాటించారు. శనివారం జాతీయ జర్నలిస్టు డేను పురస్కరించుకుని స్థానిక గ్రాండ్ ఇన్ లాడ్జిలో సీనియర్ పాత్రికేయుడు పూనెం ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా పాత్రికేయులుగా సేవలందించి పరమవధించిన పాత్రికేయులకు శ్రద్ధంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ... ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి జర్నలిస్టులేనని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలన్న, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలన్న జర్నలిస్టులదే ప్రధాన పాత్ర అని కొనియాడారు. అటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని, భద్రాచలం నియోజకవర్గ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు వచ్చేందుకు కృషి అన్నారు. ప్రైవేటు పాఠశాల, కళాశాల, ఆసుపత్రులలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ వచ్చేందుకు సహకరిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల కోరిక మేరకు పట్టణంలో ప్రెస్‌క్లబ్ భవనం కొరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చర్చించి స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని, భవన నిర్మాణం కోసం నా వంతు 25 శాతం సహాయ సహాకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో అతిధులుగా పట్టణ ఎస్సైలు విజయలక్ష్మి, పీ.వీ.ఎన్.రావులు హాజరయ్యారు. పాత్రికేయుడు నంద సభాధ్యక్షుడిగా వ్యవహరించగా, సీనియర్ పాత్రికేయులు బీ.వీ.రమణారెడ్డి, తోటమళ్ళ బాలయోగి, కాకరాల శర్మ, వసంత్ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి పాల్గొన్నారు.

# 27న జరిగే బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం భారత్ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ భద్రాచలం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ .. ఈనెల 27వ తేదీన జరిగే భద్రాచలం మండల జనరల్ బాడీ సమావేశం మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం జనరల్ బాడీ సమావేశం సందర్భంగా గులాబీ మయం అవ్వాలని భద్రాద్రి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తి అని మరోసారి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు పక్క రాష్ట్రాల ప్రచారం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు అయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్,రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మహబూబాద్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, జిల్లా పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు తాండ్ర వెంకటరమణ, చర్ల దుమ్ముగూడెం మండల పార్టీ కన్వీనర్లు దొడ్డి తాతారావు,కనితి రాముడు ,తదితరులు పాల్గొనే ఈ జనరల్ బాడీ సమావేశంలో గులాబీ సైన్యం అంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు బత్తుల నరసింహులు, కోలరాజు ,అయినాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, ఏడుకొండలు, బాడిస నాగరాజు ,కీసర యువరాజు, కాపుల సూరిబాబు, బద్ది బాబి ,ఆకోజు పృద్వి ,రాసాల శివ, డానియల్ ప్రదీప్, రవి వర్మ, ఇమంది నాగేశ్వరరావు, రాజుదేవర నాగరాజు ,మహిళా నాయకులు ప్రియాంక, గౌస్య, ఇమామ్ కాసిం, బాబు ,నాని, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులో బాంబు కలకలం... !

**బాంబ్ స్క్వాడ్ కనిపెట్టి నిర్వీర్యం చేసిన పోలీసులు**

**పోలీసులు వెళ్లే కాలిబాటల్లో బాంబులు పెట్టిన మావోయిస్టులు**

**మహారాష్ట్ర సరిహద్దు అడవులను గాలిస్తున్న స్పెషల్ బలగాలు**

**తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం**

**గోదావరి సరిహద్దు అడవుల్లోనే పలు సంఘటనలు**



తాడ్వాయి, నవంబర్ 16, ప్రభాతవార్త:

ములుగు, ఛత్తీష్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాల అడవుల్లో మావోయస్టులు అమర్చిన బాంబు కలకలం సృష్టించింది. మహారాష్ట్రలోని గచ్చిరోలి అడవుల్లో మావోయిస్టు అగ్రనేతలు సమావేశం అయ్యారని పక్కా సమాచారం అందినట్లు తెలిసింది. ఈ క్రమంలో స్పెషల్ బలగాలు భారీగా మోహరించారు. పోలీసులు వస్తారని భావించిన మావోయిస్టులు కాలి బాటల్లో బాంబులు అమర్చినట్లు పోలీసులు పసిగట్టారు. ఈ క్రమంలో బాంబ్ స్క్వాడ్ కనిపెట్టి బాంబును నిర్వీర్యం చేసినట్లు తెలిసింది. ఇలాంటి సంఘటనలు జరగడం మహారాష్ట్ర, గచ్చిరోలి, సుకుమ జిల్లా, ఛత్తీష్‌ఘడ్ అడవుల్లో గత వేసవిలో వరుసగా జరిగాయి. ఇలాంటి దుర్ఘటనలకు మావోయిస్టులు పాల్పడతారని తెలుసుకున్న పోలీసు బలగాలు అడవులను చుట్టుముట్టి బాంబులను కనిపెట్టి నిర్వీర్యం చేశారు. మావోయిస్టుల కోసం సరిహద్దు అడవులను జల్లెడ పడుతున్నారు. గోదావరి తీరం వెంబడి గల అడవులైన దండకారణ్యంలో మావోయిస్టులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ మావోయిస్టుల దుశ్చర్యలను కనిపెట్టి పోలీసులు తిప్పికొడుతున్నారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.



# నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం హైద్రాబాద్‌కు చెందిన గుండ్లపల్లి నియంత స్రవంతి దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# కాటారం వార్త

## అఖిల భారత యాదవ మహా సభ గంగారం గ్రామ కమిటి ఎన్నిక

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త



కాటారం డివిజన్ యాదవ సంఘం అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండల గంగారం గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా జిల్లాల ఒదన్న యాదవ్,అధ్యక్షునిగా బండి రాజేందర్ యాదవ్, ఉపాధ్యక్షునిగా జిల్లాల దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొట్టేకొల్ల శ్రీశేలం యాదవ్, కోశాధికారిగా ఏటేల్లి ఐలయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా మూడేతుల గౌరయ్య యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అడ్ హాక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బినవేని ఐలయ్య యాదవ్, గడవేని దేవేందర్ యాదవ్, ఆత్మకూరు కుమార్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన టీజీపీఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కందుగుల రాజన్న, ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది

కాటారం, నవంబర్ 16, ప్రభాతవార్త




మొన్న జరిగిన కాళేశ్వరం జోనల్ మీట్‌లో టీజీడబ్ల్యూఆర్ఆస్ దామెరకుంట స్కూల్ విద్యార్థులు వివిధ ఆటల పోటీలలో ఆడి సత్తా చాటారు. అండర్ 14 కబడ్డీ విభాగంలో సెకండ్, ప్రైజ్, షాట్ పుట్ అండర్ 14 సెకండ్ ప్రైజ్ సృజన, మరియు డిస్కస్ త్రో సెకండ్ ప్రైజ్ హరిప్రియ సాధించడం జరిగిందని తెలిపారు. జోనల్ మీట్‌లో ప్రైజ్‌లు గెలుచుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మానస, వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, మరియు టీజీపీఏ స్టేట్ జాయింట్ సెక్రటరీ కందుగుల రాజన్న అభినందించినట్లు తెలపారు.

## పరకాల రుద్రమ రజినిపై కేసు నమోదు..!

**-రూ.10లక్షల లోన్ ఇప్పిస్తానని మోసం..!**

**-చింతకుంట్ల నాగమణి ఫిర్యాదుపై కేసు నమోదు**

**-వివరాలు వెల్లడించిన మహదేవపూర్ పోలీసులు**

కాటారం(మహదేవపూర్), నవంబర్ 16, ప్రభాతవార్త

పరకాలకు చెందిన రుద్రమ రజిని అనే వ్యక్తి రూ.10లక్షల లోన్ ఇప్పిస్తానని, అందుకు పది మంది గ్రూపఖ సభ్యులు కావాలని, మహదేవపూర్‌కు చెందిన 9మందిని గ్రూప్ సభ్యులుగా చేర్చుకొని ఒక్కొక్కరి దగ్గర రూ.3000/- మొత్తం రూ.27వేలను రెండు నెలల క్రితం తీసుకున్నట్లు తెలిపారు. డబ్బులు తీసుకొని 2నెలలు కావస్తున్న పది లక్షల లోన్ ప్పించకపోవడంతో మోసపోయామని గ్రహించి, 9మంది సభ్యులతో ఒకరైన చింతకుంట్ల నాగమణి అనే ఆమె శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నాగమణి ఫిర్యాదు మేరకు రుద్రమ రజినిపై కేసు నమోదు చేసుకొని మహదేవపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ వెల్లడించారు.

## కాంగ్రెస్ మహిళా సదస్సు ను విజయవంతం చేయండి

మల్హర్‌రావు, ప్రభాతవార్త



ఉమ్మడి వరంగల్ జిల్లా హన్మకొండ ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఈనెల 19వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రారంభమై 11 నెలలు గడిచిన సందర్భంగా లక్ష మంది మహిళ సోదరీమణులతో జరగబోయే కాంగ్రెస్ పార్టీ మహిళ సదస్సు ఏర్పాట్లపై పార్టీ నిర్వహించిన సమీక్ష సమావేశంలో భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ సమావేశానికి విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కొండా సురేఖ ,పొన్నం ప్రభాకర్ గార్లను శాలువాతో సన్మానించి ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది.కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంభందించిన ఎంపీలు,ఎమ్మెల్యేలు,జిల్లా అధ్యక్షులు,జిల్లా చైర్మన్ లు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఘనస్వాగతం

జనగామ టౌన్, నవంబరు 16 ప్రభాతవార్త :



పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌కు జనగామలో ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశ సభ పర్యవేక్షణ సందర్భంగా శనివారం పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ వరంగల్ పర్యటనలో భాగంగా జనగామ మీదుగా వెళ్లుతున్నారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లుట్ల బైపాస్ వద్ద ఉదయం జనగామ జిల్లా కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా శాలువాలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్‌పార్టి నాయకులు, ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం సహకార వారోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘం ఎల్లప్పుడు రైతుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. రైతులు సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. రైతులకు పంట రుణాలే కాక యంత్రాలు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. ఇలాంటి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సీఈవో చిట్టె రవి, డైరెక్టర్లు రాంబాబు, బషీర్, గోపి, రాజు, శంకర్, మహేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సొసైటి రుణాల మంజూరిలో వాగ్వివాదం

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



సొసైటిలో రైతులకు పంట రుణాల మంజూరి విషయంలో పలువురి మధ్య వాగ్వివాదం నెలకొన్న సంఘటన చెన్నారావుపేటలో శనివారం నెలకొంది. వారోత్సవాల అనంతరం నూతన రైతులకు పంట రుణాల మంజూరిపై చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన పాలకవర్గం సమావేశం అయ్యారు. వైస్ చైర్మన్ చింతకింది వంశీ మాట్లాడుతూ తమ గ్రామంలో తమకు తెలియకుండా సభ్యులకు రుణాలు ఎలా ఇస్తారని, దీంట్లో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. అదేసమయంలో అక్కడ ఉన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్‌తో పాటు మరికొంత మంది ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అర్హులైన రైతులకు రుణాలు వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడితే ఇలా ఇబ్బంది పెట్టడం తగదన్నారు. పాలకవర్గం ఉన్నదే రుణాలు అందించడానికి అని అంతే తప్ప రాజకీయ వ్యక్తులు రావడం ఏమిటని వైస్ చైర్మన్ అన్నారు. ఇదే విషయంలో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది.

**-పోలీసుల జోక్యంతో సర్దుమనిగిన వివాదం....**

కాగా చిలికి చిలికి గాలివానలాగా గొడవ తారాస్థాయికి పెరగడంతో నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి, నెక్కొండ ఎస్ఐ మహేందర్, ఏఎస్ఐ లక్ష్మణమూర్తిలు సొసైటి వద్దకు చేరుకున్నారు. చిన్న చిన్న విషయాలకు ఇలా గొడవ పడటం మంచిది కాదన్నారు. రైతుల రుణాల విషయంలో చైర్మన్ ఆధ్వర్యంలో సామరస్యంగా చర్చించుకోవాలని ఇరువురికి నచ్చచెప్పడంతో సమస్య సర్దుమనిగింది.

## సింగరేణి మహిళా ఉద్యోగులకు సముచితస్థానం

**- మణుగూరు ఏరియా మహిళా ఉద్యోగుల**

**కౌన్సిలింగ్‌లో జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :

సింగరేణి సంస్థ యాజమాన్యం మహిళలకు, యువతులకు వారి అర్హతలకు తగిన ఉద్యోగ నియామకాలు చేస్తూ సముచితస్థాని కల్పించడం జరుగుతుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్‌హాలు నందు ఏరియాలోని గనులు, డిపార్టుమెంట్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా బదిలీవర్కర్లు, జనరల్‌మజ్దూర్‌లకు నిర్వహించిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏరియాలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులలో అవకాశాలు పొందేందుకు మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, 68మందికి గాను 58మంది హాజరయ్యారన్నారు. ఏరియాలో వివిధ గనులు, డిపార్ట్‌మెంట్ల నందు ఖాళీలను గుర్తించి ఆయాస్థానాల్లో మహిళా ఉద్యోగులకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. మణుగూరు ఏరియాలో వివిధ విభాగాల్లో కన్వేయర్, పంపు, వాల్ ఆపరేటర్లు, చార్జర్‌సేఫ్టీ, ల్యాంప్‌రూం ఫిట్టర్, కుక్, కుక్ హెల్పర్, వెండర్, ఆఫీస్ అటెండెంట్, స్వీపర్, సర్వేమజ్దూర్, స్టోర్స్ ఇష్యూ మజ్దూర్, సాంప్లింగ్ మజ్దూర్, ఈపీ గ్రీసర్ హెల్పర్, జనరల్‌మజ్దూర్, ఎక్స్‌ప్లోసివ్ క్యారియర్ ఖాళీలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు తమకు ఇష్టమైన స్థానాల్లో పనిచేసేందుకు వెంటనే తమ ఆమోదాన్ని తెలియజేయడం జరిగిందని, మిగతావారికి ఆప్షన్లు ఇవ్వమని కమిటీ సభ్యులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేషగిరిరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# 19న సిఎం సభను విజయవంతం చేయాలి

## పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్హనుమకొండ బ్యూరో



ప్రభాత వార్త నవంబరు 16:

ఈ నెల 19 న హన్మకొండ లో సి ఎం రేవంత్ రెడ్డి సభ విజయ వంతం చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ నయీంనగర్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ ,దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. 11నెలల ప్రజా ప్రభుత్వ పనితీరు పై ఈ నెల 19 తేదీన హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ స్టేడియంలో నిర్వహించే ఇందిరా శక్తి సభ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న కాళోజి కళాక్షేత్ర కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...ఇందిరామహిళా శక్తి సభలో ప్రజలను, పార్టీ కార్యకర్తలను సమీకృతం చేయాలనేది ముఖ్య ఉద్దేశ్యం.రాణి రుద్రమదేవి ఏలిన ఖిల్లా ఓరుగల్లులో జిల్లాలో మొట్ట మొదటి విజయోత్సవ సభ నిర్వహించుకోవాలని ప్రభుత్వ నిర్ణయించుకుంది.గడిచిన 11నెలలుగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు అనేకం నిర్వహిస్తున్నాం.క్షేత్ర స్థాయిలో మన పనితీరు ప్రజలు గమనిస్తున్నారు. ప్రతిపక్షం సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నప్పటికి నిజమైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం చేరుతుంది.ప్రజాస్వామిక పద్ధతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో వరంగల్ నగరానికి అభివృద్ధి వరాల వస్తున్నాయని, మహా నగర అభివృద్ధికి కీలక ప్రకటనలు చేయనున్నారని ఈ కార్యక్రమంలో ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్,ప్రభుత్వవిప్ రామచంద్రు నాయక్,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, రేవూ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, డాక్టర్ మురళి నాయక్,మేయర్ గుండు సుధారాణి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పైడాకుల అశోక్, ప్రకాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రేగిదేతి చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి,రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ రియాజ్ మరియు టీపీసీసీ నాయకులు,రాష్ట్ర నాయకులు తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు,జి.డ బ్ల్యూ. మునిసిపల్ కమిషనర్

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ : ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా, దివాకరా టి.ఎస్., రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శనివారం పరిశీలించారు.సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు.



ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్, ఇతర శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ గా గ్రూప్ 3 పరిక్ష నిర్వహించాలి

## హనుమకొండ అధనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:

ఈ నెల 17, 18 న జరిగే గ్రూప్ 3 పరిక్ష కేంద్రాల చీఫ్ సూపెరెండెంట్లు ,రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ సంబంధిత అధికారులతో హనుమకొండ జిల్లా అధనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో తమకు కేటాయించిన అన్ని పరీక్షా కేంద్రాలను అధికారులు ముందు రోజే చేరుకొని అన్ని సదుపాయాలు ఉన్నాయి లేనిది గమనించి, లేనట్లయితే సంబంధిత అధికారులతో ప్రతిది సమకూర్చుకోవాలని కోరారు. పరిక్ష కేంద్రంలో నిరంతర విద్యుత్ , మంచి నీరు, టాయిలెట్స్ సౌకరులు కల్పించాలని, ముఖ్యంగా అంగవైకల్యం ఉన్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్లో పరిక్ష రాసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని , అవసరం ఉన్న వారికి స్క్రైబ్ లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్క రూట్ అధికారులు తమకు కేటాయించిన రూట్లో పరిక్ష ప్రశ్న పత్రాలు తరలించే సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీసు బందోబస్తుతో ప్రరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని దారిలో ఏటువంటి సమస్య ఏదురు అయిన వెంటనే సంబంధించిన అధికారులకు తెలియజేయ్యాలన్నారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారులు పరిక్ష కేంద్రంలోకి కేవలం ఐడెంటిటీ కోసం హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు , పాన్ కార్డు లేదా మరియు ఏ ఇతర ప్రభుత్వ ఆమోదించిన గుర్తింపు కార్డు మాత్రమే సమర్పించే విధంగా చర్యలు ఉండాలని అన్నారు. ఏ ఒక్క అభ్యర్థి తమ వెంట సెల్ ఫోన్లు , స్మార్ట్ వాచ్ , ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రం లోకి అనుమతించకుండా పకడ్బందీ చర్యల చేపట్టాలన్నారు. కేంద్రం లో ఉన్న ఐడెంటికల్ అధికారులు సరి అయిన సమయంలో బయో మెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని , అటెండెన్స్ తీసుకునే క్రమంలో ఏటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే తమ పైఅధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరిక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్.డి. ఓ. రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవికుమార్, కలెక్టరేట్ ఎ. ఓ. గౌరి శంకర్ సంబంధిత చీఫ్ సూపరెండెంట్లు , డిపార్ట్మెంట్ అధికారులు, లోకల్ రూట్ , ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటికల్ అధికారులు పాల్గొన్నారు.

# పొన్నం కు హసన్పర్తి లో ఘన స్వాగతం

హసన్ పర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త.

ఈనెల 19వ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ రానున్న సందర్భంగా వాటి ఏర్పాట్లను పరిశీలించుటకు శనివారం వరంగల్ కు వచ్చిన రోడ్డు, భవనాల, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హసన్ పర్తి లో కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. హసన్ పర్తి, బస్టాండ్ సమీపంలో 66వ డివిజన్ కు సంబంధించిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు పొరెడ్డి మహేందర్ రెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, పోతరాజు ప్రభాకర్, జన్ను రవీందర్, బల్సుకురి శ్రీనివాస్, వింజమూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, కనపర్తి కిరణ్, గొర్రె రమేష్, ఆటో రమేష్ తదితరులు పాల్గొన్నారు



# హన్మకొండ వార్త

## బాధిక కుటుంబాలకు అండగా ఉంటాం

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.

శాయంపేట నవంబర్ 16, ప్రభాతవార్త :



బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి మండలంలోని గోవిందాపూర్ ,పత్తిపాక, మండల కేంద్రానికి చెందిన దైనంపల్లి రవి,న్యాతని సదానందం, బాబు ఐలమ్మ, ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపెల్లి రవిందర్ ,మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, వరదరాజు, బాసని మార్కండేయ పాల్గొన్నారు

## హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ గా మళ్లీ అజీజ్ "ఖాన్ "సాబ్ కే

### క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తకు పట్టం కట్టిన హస్తం

### ప్రభుత్వం విద్యార్థుల కష్టాలు తెలిసిన అనుభవజ్ఞుడు అజీజ్ ఖాన్

ప్రభాతవార్త సుబేదారి:

ఎట్టకేలకు అనుకున్న విధంగా హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ ను అనుభవజ్ఞుడైన నికార్సైన క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్త అజీజ్ ఖాన్ ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. శనివారం రోజు సాయంత్రం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రంథాలయ చైర్మన్ లను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది దీనిలో భాగంగా హనుమకొండ జిల్లాకు చెందిన మహమ్మద్ అజీజ్ ఖాన్ అజీజ్ ఖాన్ కు మళ్లీ గ్రంథాలయ చైర్మన్ గా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది దీని వెనుక అజీజ్ ఖాన్ యొక్క అనుభవం కాంగ్రెస్ కార్యకర్తగా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శిగా ఉమ్మడి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నగర ప్రజల్లో విద్యార్థినీ విద్యార్థుల్లో గొప్ప స్థానాన్ని సంపాదించుకున్నాడు దీనికి తోడు న్యాయం రాజేందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడుగా పేరు ఉండడం కూడా అజీజ్ ఖాన్ కి ఈ హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ ను మళ్లీ వరించడం పలువురు సంతోషం వ్యక్తం చేశారు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకొని మునుముందు పేరు ప్రఖ్యాతలతో పాటు మంచి హోదాలో ఉండాలని కోరుకుంటున్నట్లు సన్నిహితులు తెలిపారు

## గ్రూప్ 3 పరీక్షకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను.

నవంబర్ 16 ప్రభాతవార్త



బాలసముద్రం :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసి) వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ 3 పరీక్షలకు ప్రత్యేక బస్సులు నవంబర్ 17 మరియు 18 తేదీలలో నడు పుతున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను గారు ఒక ప్రకటనలో తెలియజేశారు.గ్రూప్3 పరీక్ష రాయబోయే అభ్యర్థులు సమయానికి తమ పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా అన్ని బస్ స్టేషన్లలో .. లీత్రీ బీనిలిశి ఫ్రీగీ, విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు బస్సులు అందుబాటులో ఉండే విధంగా ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని ముఖ్య పాయింట్ల నుండి బస్సులు ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. మరియు అన్ని ముఖ్య కూడళ్ల వద్ద వాలంటీర్లను నియమించామని తెలియజేశారు. పరీక్షకు హాజరు అగు అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సులభంగా పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రూప్3 పరీక్ష రాసే అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఆదాయం

కె.న్ . బైయోసైన్సెస్ వ్యవస్థాపకులు శ్రీమతి.సుధా రెడ్డి

**ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :** దేశీయ వంట నూనెల అవసరాలు తీర్చడంలో పామాయిల్ ది సింహభాగం. ప్రతి ఏటా దేశానికి అవసరమైన వంట నూనెలో ఇండోనేషియా, మలేషియాల నుంచి 70 శాతం నూనెను దేశం దిగుమతి చేసుకుంటోంది. దీని కోసం ఏటా రూ.1.20లక్షల కోట్లు విదేశాలకు చెల్లిస్తోంది. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహకాలను ప్రభుత్వం అందిస్తుందని కె.న్ . బైయోసైన్సెస్ వ్యవస్థాపకులు శ్రీమతి.సుధా రెడ్డి తెలియజేసారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలా..? చేస్తే లాభమా నష్టమా..? ప్రభుత్వం ఎంత వరకు ఆదుకుంటుంది అన్న , మనం ఏదైనా కొత్త పంట వేసేటప్పుడు ఇది లాభదాయకమేనా అనే డౌట్ వేధిస్తూ ఉంటుంది. ఎందుకొచ్చిన రిస్క్.. అని మళ్లీ పాత పంటల వైపే చూస్తాం.ఇండియాలో ఒక కోటి ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసినప్పుడే.. విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం రాదు అని, ఆయిల్ పామ్ తోటల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 1 టన్ను పామాయిల్‌కి మద్దతు ధరను రూ.10వేలుగా నిర్ణయించింది. ఐతే..



ప్రస్తుతం మార్కెట్ రేట్ టన్నుకు రూ.20 వేలుగా ఉందని అధికారులు అంటున్నారు. 1 ఎకరాకి కనీసం 57 మొక్కలు నాటుకోవచ్చని, 35 ఏళ్ల పాటూ మొక్కలు ఉంటాయనీ, 30 ఏళ్లపాటూ దిగుబడి వస్తుందని చెబుతున్నారు. ఒక ఎకరాలో పండే పామాయిల్ గింజల ద్వారా వచ్చే నూనె, 9 ఎకరాల్లో పండే వేరుశనగల నుంచి వచ్చే నూనెకు సమానం అని అధికారులు చెబుతున్నారు. 1 ఎకరం నుంచి నెలకు కనీసం ఒక టన్ను దిగుబడి కచ్చితంగా వస్తుంది అంటున్నారు. ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది.

# ప్రభుత్వ వైద్యశాలలలో మెరుగైన వైద్యం అందించాలి





.ములుగు జిల్లా ప్రభాత వార్త,

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలకు(మగ) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి .డాక్టర్ గోపాలరావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ .పవన్ కుమార్ ,డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. రణధీర్ పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి డియం అండ్ హెచ్ఓ డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సహాయము అందడంలో పర్యవేక్షకుల పాత్ర అతి ముఖ్యమైనదని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో పర్యవేక్షకులు సరైన పనితీరును అవలంబించకపోతే శాకాపురమైన చర్యలు ఉంటాయని తెలిపారు. లక్ష్య సాధన కాల పరిమితిని దృష్టిలో ఉంచుకొని నిర్దిష్టమైన సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకొని వాటికి అనుగుణంగా క్రింది స్థాయి ఉద్యోగులను సమన్వయపరచుకొని, లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ప్రతి వారంలో బుధ,శని వారాలలో జరుగు టీకా కార్యక్రమములో లబ్ధిదారులైన పిల్లలను ముందస్తుగానే టీకాల సమయాన్ని తేదీని తెలియపరచి,టీకా లబ్ధిదారులైన పిల్లలు వచ్చేటట్లు ఆశా కార్యకర్తలకు,ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాత శిశు సంక్షేమ, పోషణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు ఎక్కువగా అయ్యేటట్లు చూసే బాధ్యత పర్యవేక్షకులదే అని తెలిపారు. అదేవిధంగా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమము మూడవ ఫేస్ వచ్చే ఫిబ్రవరి మాసం వరకు పూర్తి చేయాలని తెలిపారు. వర్షాకాలము పూర్తి అయినప్పటికిని మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆరోగ్య కార్యకర్తలను,ఆశా కార్యకర్తలను ఉంచే బాధ్యత పర్యవేక్షకులదే అని తెలిపారు. టీబి కేసుల నమోదు, స్క్రీనింగ్ లను పెంచేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో ముందస్తు సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకుని టీబి రోగులను గుర్తించి వారికి మందుల పంపిణీ చేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ మాస్ మీడియా ఆఫీసర్ సంపత్, ఏఎంఓ దుర్గారావు, డిపి హెచ్ఎంఓ శకుంతల, డిపిఎం సాంబయ్య ,సంజీవరావు, సత్యనారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్స్, వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య, నాగేశ్వరరావు, డిస్టిక్ మెడిసిన్ స్టోర్ ఇంచార్జ వినోదర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, పబ్లిక్ హెల్త్ నర్స్ లు, మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, పర్యవేక్షకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ



**గోవిందరావుపేట ప్రభాతవార్త** శనివారం మండలంలోని పసర గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల మృతి చెందిన బండ సమ్మయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపు మేరకు గోవిందరావు పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి, వారి కుటుంబానికి అండగా నిలిచి 5000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, దేపాక కృష్ణ, మండల మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునీత, గ్రామ ఉపాధ్యక్షులు పంగ శ్రీను, యనమద్దిని శ్రీనివాస్, భూక్య సుమలత, గొంది కిరణ్, గాజుల కిరణ్, వేల్పుల సాంబయ్య, గాజుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి ధాన్యం అమ్మొద్దు

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్

గోవిందరావుపేట ప్రభాతవార్త

గోవిందరావుపేట లో వరి కొనుగోలు కేంద్రాలను పసర ఎస్సై అచ్చు కమలాకర్ పరిశీలించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లోనే (వడ్లను) ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారులకు వరి ధాన్యం అమ్మి మోసపోవద్దని పసర ఎస్సై అచ్చు కమలాకర్ అన్నారు. రైతులుధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారుచల్వాయి గ్రామంలో రైతుల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలని, సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు సూచించారు. సెంటర్ పరిధిలో ఉన్న రైతులకు ప్రజలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంటర్లలో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలియజేశారు. మండలంలోని రైతులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్టయితే తమ దృష్టికి తీసుకురావాలని, పసర ఎస్ఐ అన్నారు.



# ములుగు వార్త

## పోగొట్టుకున్న ఫోన్ రికవరీ

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర పోలీసు స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సాయంతో కనుగొని శనివారం బాధితుడికి అప్పగించారు.పసర ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. బుస్సాపూర్ గ్రామానికి చెందిన బోడ మోహన్ అను వ్యక్తి 15 రోజుల కిందట బుస్సాపూర్ నుండి చల్వాయి గ్రామానికి బైక్ మీద వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయిందని, సెల్‌ఫోన్ పోవడంతో పసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేశాడు. పసర ఎస్సై కమలాకర్ టెక్నాలజీ ఆధారంగా సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా.. చోరీకి గురైనా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరుచాలని సూచించారు.

## ప్రజలకు ఉచిత విద్య వైద్యం ఉపాధి కల్పించాలి

ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :



ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం. ములుగు జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి. టీవీ మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరికీ. మాట ఇచ్చిన ఆరు గ్యారంటీ లతోపాటు ఉచిత విద్య ఉచిత వైద్యం,ఉపాధి ఇండ్లుని. ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. ఈ ఐదు అంశాలను కనుక ఈ ప్రభుత్వాలు. నెరవేర్చకుంటే. ధర్మసమాజ్ పార్టీ.అనేక రూపాలల్లో.బహిరంగంగా ప్రజాస్వామ్య పోరాటం చేస్తామని. రాష్ట్ర ప్రభుత్వాన్ని. హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ తరుణ్. మహారాజ్. రాష్ట్ర నాయకులు మల్యాల మనోహర్. మండల అధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు

## సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ ఓ పి శరత్



గోవిందరావుపేట ప్రభాతవార్త మండలంలోని ప్రాజెక్ట్ నగర్, రాఘవ పట్నం, గ్రామాలలో నిర్వహిస్తున్న ఎంపీ ఓ శరత్ శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన గడువు లోపు సర్వేను పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి పొర పాట్లు జరగకుండా సర్వేను పూర్తి చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ప్రాజెక్ట్ నగర్ గ్రామ కార్యదర్శి అల్లం సరోజన, ఎనుమరేటర్ జి విజేందర్, జె అరుణ్ కుమార్, రాఘవపట్నం ఎనుమరేటర్ ప్రహారిక, తదితరులు ఉన్నారు.

# ఆశా లకు పిక్స్డ్ వేతనం తక్షణమే ప్రకటించాలి

నవంబర్ 29న ఆశాల చలో ఢిల్లీని జయప్రదం చేయండి

. సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

**ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :** క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో అందరికి నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా లు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విదంగా పిక్స్డ్ వేతనం 18 వేలు తక్షణమే అమలు చేయాలనీ ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రం లోని గాంధీ చౌక్ హాలులో ఆశా యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నీలాదేవి అధ్యక్ష తన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ గారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆశా లకు పిక్స్డ్ కనీస వేతనాలు అమలు చేయక పోవడం తో శ్రమ దోపిడీ కి గురి అవుతున్నారని అన్నారు.. మేడారం జాతర సందర్భంగా డ్యూటి చేసిన ఆశా లకు నేటికీ టీ ఏ, డి ఏ లు అందక పోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్నికల డ్యూటీ డబ్బులు ఇవ్వాలని సర్వే డబ్బులు రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆఫీస్ నుండిజిల్లా కు వచ్చిన ఆశా లకు ఇవ్వకపోతే ఎలా అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డుతో గుర్తించినప్పటికీ ఆశాల శ్రమను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం గుర్తించడం లేదని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వెంటనే పారితోషకాల పద్ధతిరద్దుచేసి కనిస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్, సత్యవతి, పాప, సరిత, శివకుమారి, రమాదేవి, ప్రసన్నకుమారి,రజిత, పద్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## రామాలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

*ఏటూరునాగారం, నవంబర్ 16, ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం భక్తులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, మణికంఠ శర్మల ఆధ్వర్యంలో ఈ వ్రతాలను చేయించడం జరిగింది. ఈ సామూహిక వ్రతాల్లో పాల్గొన్న దంపతులకు యల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, లక్ష్మీ దంపతులు వ్రతం చేయించుకునేవారికి వస్త్రాలు, గాజులు, కుంకుమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి,అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు

**ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్బంగా జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లిలో శనివారం పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులకు దేశాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై, కళాశాలల విద్యార్థులకు నిరుద్యోగం ఉపాధి కల్పన అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అన్నారు. గ్రంథాలయాలలో వివిధ రకాల పుస్తకాలు ఉంటాయని, కనుక ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు ఒక గంట గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేసి ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకున్నట్లయితే ఉజ్వల భవిష్యత్తుకు నాంది అవుతుందని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. తరగతి పుస్తకాలే కాకుండా గ్రంథాలయంలో జ్ఞానాన్ని అందించుటకు రకరకాల పుస్తకాలు ఉన్నాయని గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనం చేసినట్లయితే జీవితంలో మనం ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంతోపాటు సమాజ అభివృద్ధికి, దేశాభివృద్ధికి తోడ్పడవచ్చు అన్నారు. పుస్తక పఠనంతో పాటు దినపత్రికలు కూడా చదివితే సమాజంలో జరుగుతున్నటువంటి విషయాలన్నీ కూడా అర్థం చేసుకుంటూ చెడు మార్గంలో నడవకుండా సన్మార్గంలో ముందుకు సాగవచ్చు అని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిరోజు గ్రంథాలయాలను సందర్శించి ఒక గంట పుస్తక పఠనం చేయుటకు ప్రతిజ్ఞ చేయించినారుఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వీరభద్రయ్య, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు రహీంపాషా ,శేఖర్, క్రాంతి కుమార్, కల్పన ,మరియు గ్రంథాలయ సిబ్బంది టీ.చంద్రమోళి, ఈ. శారద, పి. రవీందర్, బి. రాకేష్, కె.మంజుల, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గం సూరయ్య ములుగు జిల్లా కేంద్రంలో కవి సమ్మేళనం

*ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :*



జిల్లా కేంద్ర గ్రంథాలయం ములుగు నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవం లో భాగంగా మూడవరోజు న గ్రంథాలయ గు పితామహు డు ఎస్వీ రంగనాథన్ కు పూలమాలవేసి స్మరించుకోబడినది. తదుపరి ములుగు జిల్లా ప్రముఖ కవులతో కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమముకు ములుగు జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మరియు దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ప్రముఖ కవి దుర్గం సూరయ్య సభ అధ్యక్షతన వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కవులు కొండ్ల శ్రీనివాస్, చల్లగురుకుల రాజు, ఇ.లెనిన్, ఎండి హమీద్, ఎస్ నాగేందర్, ఎస్ రాజమోళి, బైకాని రాజు, వేములపల్లి కుమార్ స్వామి పాల్గొనడం జరిగినది. తదుపరి దుర్గం సూరయ్య జనరల్ హ్యాండ్ బుక్ నువ్వు ఆవిష్కరించడం జరిగినది ఇట్టి కార్యక్రమం కు సీనియర్ అసిస్టెంట్ ఎస్.నిఖిల్, గ్రంధపాలకులు బి.సమ్మక్క, కంప్యూటర్ ఆపరేటర్ బి.రాకేష్, సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

..జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి** నేడు, రేపు జరుగను న్నగ్రూప్ 3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు ఉదయం 7 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలలో 3707 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 05, స్పెషల్ స్క్వాడ్ 02, రూట్ ఆఫీసర్స్ 06, జాయింట్ రూట్ ఆఫీసర్స్ 06, చీఫ్ సూపరిన్టెండెంట్లు 17,పరిశీలకులు 17, శాఖ అధికారులు 17, అభ్యర్థుల గుర్తింపు, హాల్ టికెట్ తనిఖీ అధికారులు 35 మందిని నియమించినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు టిజిపిఎస్సి నిబంధనలు పాటించాలని తెలిపారు. ఉద్యోగ సాధనకు చాలా కష్ట పడి సన్నద్ధం అయ్యారని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా నిష్పక్షపాతంగా పరీక్ష వ్రాయాలని సూచించారు. అభ్యర్థులు ఓ ఎం ఆర్ షీట్ నింపుటలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. 17వ తేదీ ఉదయం, మధ్యాహ్నం పరీక్ష ఉంటుందని, ఉదయం 8.30 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 గంటల సమయం దాటితే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని, గేట్లు మూసేయ్యాలని తెలిపారు. 18వ తేదీ పరీక్షకు 8.30 నుండి పరీక్షా కేంద్రాలలోకి అభ్యర్థులకు అనుమతిస్తారని, 9.30 గంటల తదుపరి గేట్లు మూసే య్యాలని ఆదేశించారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని తెలిపారు. అభ్యర్థులు బయోమెట్రిక్ హాజరు ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురుషులకు, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సందర్బంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.

## సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులు అన్ని కార్యాలయాల్లో నియమించండి

*పర్వతగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త*

వర్ధన్నపేట నియోజకవర్గంలో పర్వతగిరి మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ప్రతి మండల ప్రభుత్వ కార్యాలయాలు మరియు గ్రామ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డు నియమించాలని శనివారం తాసిల్దార్‌కి వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వర్ధన్నపేట అధ్యక్షుడు ఎద్దు రాహుల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్ధమైనటువంటి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్5(1)(2) ప్రకారం మండలంలోని మరియు గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు సెక్షన్ 4(4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని మరియు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమాచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్4(1)(8) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17 అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచగలరని కోరుతున్నారు. సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖాపరమైన అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సమ్మన్,దినేష్, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



**పర్వతగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త** వరంగల్ జిల్లా పర్వతగిరి పట్టణ కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ ఏరియాలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీడీవో, పర్వతగిరి స్పెషల్ ఆఫీసర్ శంకర్ నాయక్, ఏపీవో సుశీల్ కుమార్, ఎంపీఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీలు రఘు, దయాకర్, కారోబార్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలిగించకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త*

ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం చేతికందుతున్న తరుణంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైస్‌మిల్లర్లకు, అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో సివిల్ సప్లై రెవిన్యూ, వ్యవసాయ శాఖ, అధికారులు, రైస్‌మిల్లర్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో పదేళ్ల వరి ధాన్యాన్ని విక్రయించుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని ప్రస్తుతం తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులందరు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు. గతంలో రైస్‌మిల్లర్లు 40 కేజీల ధాన్యం బస్తాకు రెండు నుంచి మూడు కిలోల తరుగు తీయడం వల్ల రైతులు క్వింటాకు 8 నుంచి పదికిలోలు నష్టపోయేవారన్నారు. తేమ, ఇసుక, తాలు పేరుతో రైస్‌మిల్లర్లు తరుగు తీయడం వలన వారికి చెడ్డపేరు వచ్చిందన్నారు. పరోక్షంగా రైస్‌మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నారనే అపవాదు ఉండటం వలన ఈ సారి అలాంటి అపోహలు తొలగించాలని అటు రైస్‌మిల్లర్లకు గాని ఇటు ప్రభుత్వానికి గాని చెడ్డపేరు రాకుండా కొనుగోలు చేపట్టాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రైతులకు ధాన్యం శుభ్రం చేసే యంత్రాలు, ఆరబోయటానికి తార్బలిన్ షీట్లు అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 33 రకాల వరి ధాన్యాన్ని సన్నవడ్లుగా పనిగణించి రూపాయలు క్వింటాకు 500 బోనస్ ప్రకటించినందున రైతులు సైతం ధాన్యాన్ని ఆరబోసి సరైన మాశ్చర్ వచ్చే విధంగా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్‌మిల్లర్లు క్వింటాలుకు 67 కేజీల బియ్యాన్ని అందించాలన్నారు. రాష్ట్రంలో ఏ విధమైన నిబంధనలు ఉంటే ఆ నిబంధనలు కూడా ఇక్కడ వర్తిస్తాయన్నారు. మిల్లర్లకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడంలో ముందుంటారన్నారు. నియోజకవర్గంలో 71 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఇప్పటికే 52 కొనుగోలు కేంద్రాలలో కాంటాలు మొదలయ్యాయన్నారు. ప్రభుత్వం అధికారులు, మిల్లర్లు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలన్నారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు కార్యచరణ చేపట్టి కొనుగోల్లు సాఫీగా చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా 40 కేజీల బస్తాకు ఒక కేజి మాత్రమే తరుగు తీయాలన్నారు. గతంలో జరిగిన పాత పద్దతులకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైస్‌మిల్లర్ల అభిప్రాయాలను కూడా అడుగడంతో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్‌కుమార్‌తో పాటు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు దేవునూరి అంజయ్య, గోనెల రవీందర్, సింగిరికొండ మాధవశంకర్, కోమాండ్ల భూఫాల్‌రావులు మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం ఒక క్వింటా ధాన్యం కొనుగోలు చేసి మిల్లింగ్ చేస్తే 67 కిలోలు రావడం లేదని దీని వల్ల తమకు నష్టం వాటిల్లుతుందన్నారు. సీఎంఆర్ వల్ల గత పదేండ్ల నుంచి నష్టపోతున్నామని దీంతో రైస్‌మిల్లర్లు తమ బిల్లులను మూసుకుంటున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయంటున్నారు. సన్నరకం వడ్లు 14, 15 శాతం మ్యాశ్చర్ వచ్చే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం యంత్రాలపై ఆధారపడ్డ రైతులు తమ ధాన్యాన్ని తొందరపాటుతో విక్రయించాలని చూస్తూ ధాన్యం ఆరక ముందే మిల్లుల వద్దకు తెచ్చి తరుగు ఎంతైనా తీసుకోండి కాంటాలు మాత్రం చేపట్టండంటూ బలవంతం చేస్తున్నారన్నారు. కొంత మంది రైతులు ప్రజాప్రతినిధులతో పైరవీలు చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తమపై ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వం చూడాలని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న వడ్లకు రూపాయలు క్వింటాకు 500 బోనస్ ఇవ్వడం ఎంతో సంతోషమని అన్నారు. అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ప్రభుత్వం గోడౌన్‌లను కేటాయించాలని తెలిపారు. ప్రస్తుతం మన నియోజకవర్గంలో ఉన్న గోడౌన్‌లలో ఇతర జిల్లాలకు చెందిన ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నారని దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. డివిజన్‌లో 61600 ఎకరాలలో వరిసాగు అయినందున 99 శాతం సన్నరకాలే ఉన్నాయని ప్రభుత్వం సహకరిస్తే రైతుల నుంచి ఎంత ధాన్యాన్ని అయిన కొనడానికి తాము సిద్దంగా ఉన్నామని సూచించారు. అందుకు ఎమ్మెల్యే మిల్లర్లకు తమ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, డీఎస్‌వో సంధ్య, డిఆర్‌డీఏ అడిషనల్ పీడీ రేణుకదేవి, ఆర్డీవో ఉమారాణి, వ్యవసాయశాఖ ఏడిఏ రాంరెడ్డి, తహసీల్దార్ రాజేష్, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డిలతో పాటు జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్‌కుమార్, నర్సంపేట డివిజన్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గందం నరేందర్ లతో పాటు రైస్‌మిల్లర్లు దేవునూరి అంజయ్య, గోనెల రవీందర్, సింగిరికొండ మాధవశంకర్, భూపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్రస్వామిని దర్శించుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్

*కురవి, నవంబర్15, ప్రభాతవార్త:*

భద్రకాళి సమేత వీరభద్రస్వామిని శుక్రవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటోళ్ల గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్‌లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో కార్తీక దీపోత్సవంలో పాల్గొని ప్రమిదలను వెలిగించారు. జ్వాలతోరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని సాదరంగా ఆహ్వానించి అశీర్వచనాలు నిర్వహించారు. ఆలయ ఈవో సత్యనారాయణ వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, మండల నాయకులు మోహన్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఎన్.రాజేందర్‌కుమార్, శరత్‌కుమార్, వీరన్న, సురేందర్‌రెడ్డి, ఆనందం, కృష్ణ, వీరన్న, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం..

**- 16పరీక్షా కేంద్రాల్లో 5446మంది అభ్యర్థులు**

**- పరీక్షా కేంద్రం పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాకేంద్రంలోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న గ్రూప్–3 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌళిక వసతులు, మెడికల్ కిట్ తదితర విషయాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తరగతి గదులను తనిఖీచేసి బెంచీలపై అతికించిన హాల్‌టికెట్‌ల నంబర్లను అత్యంత జాగ్రత్తగ సరైన విధంగా ఉండేలా సరిచూసుకోవాలన్నారు. అలాగే బ్లాక్ బోర్డుపై అభ్యర్థుల





సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల ముందు సూచిక వివరాల వంటి అంశాలపై ఆరా తీశారు. ఈనెల 17, 18తేదీల్లో ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు మధ్యాహ్నం 3గంటల నుంచి 5.30గంటల వరకు ఈ పరీక్ష జరగనుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 5446మంది అభ్యర్థులు 16పరీక్షా కేంద్రాల్లో గ్రూప్–3పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పరీక్షా సమయానికి 144సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు ఆర్‌టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**– అభ్యర్థులకు కీలక సూచనలు..:**

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా గ్రూప్–3 హాల్‌టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్‌లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్‌టికెట్‌ను ఏ4 సైజ్ పేపర్‌లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌పై అభ్యర్థులు తమ తాజా పాస్‌పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్‌లోడ్ చేసిన హాల్‌టికెట్‌పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ అటెస్ట్‌తో మూడుపాస్ పోర్టు ఫోటోలతోపాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, ఆభరణాలు ధరించరాదని, అలాగే మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టంచేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్‌టికెట్‌ను బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్ తోపాటు గుర్తింపు పొందిన ప్రభుత్వం ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమవెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అరగంటకోసారి బెల్‌మోగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్ 9052308621నంబరులో సంప్రదించాలని, నిపుణులు అందించే సలహాలు, సూచనలచే వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. పర్యవేక్షణలో ఆర్‌సి నర్సయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, హౌసింగ్ ఈఈ దామోదరరావు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 19న సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా తగిన ఏర్పాట్లపై ఉమ్మడి జిల్లా కలెక్టర్లు శనివారం హన్మకొండ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్‌కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 19న సీఎం పర్యటనలో భాగంగా హన్మకొండలోని ఆర్ట్స్ కాలేజీలో జరిగే కార్యక్రమంలో జనగామ జిల్లానుంచి 3500మంది స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులతో రెండుస్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పెంబర్తి హస్తకళలకు సంబంధించి ఇత్తడితో రూపొందించిన హస్తకళలు, జౌళిశాఖ నుంచి ఒక్కోటి చొప్పున రెండు స్టాళ్లను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.125కోట్ల చెక్కుల పంపిణీ కూడా జరగనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులు సభా ప్రాంగణానికి జాగ్రత్తగా వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం పర్యటనలో భాగంగా ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం, జెండర్ క్లినిక్‌ల ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# 3.25 కోట్లతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు శంఖు స్థాపన

## విద్యార్థుల భవిష్యత్ అధ్యపాకులపైననే... .ప్రారంభంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ జూనియర్ కళాశాల నూతన భవనానికి 3.25 కోట్లతో శంఖు స్థాపన చేసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి ఈ సందర్భంగా మాట్లాడారు వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకుల పైననే ఉందని విద్యార్థులకు కాస్మోటిక్ మెస్ స్ ఛార్జీలు కూడా పెంచి వారి యొక్క విద్య విధానాన్ని పెంచడం కోసం పలు సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశామని అన్నారు వారికి విద్య అందించడం కోసం ముందు ముందు రాబోయే రోజుల్లో మరిన్ని అధ్యాపకుల పోస్టులను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా అన్నారు తెలంగాణలో 1029 గురుకులాలు మూడు వేలకు పైగా ఎస్సీ, బీసీ మైనార్టీల పాఠశాలలు తోపాటు కస్తూర్బా గాంధీ హాస్టల్లో ఉన్నాయని పాఠశాలలతో పాటు గురుకులాలు సంక్షేమ హాస్టల్లో మరిన్ని సౌకర్యాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వము విద్యార్థులపై దృష్టి సారించిందని ప్రతి ఒక్క అధ్యాపకులు పిల్లలపై దృష్టి సారించి విద్యా విధానం పట్ల మెరుగుపరచాలని ఈ సందర్భంగా అన్నారు పాఠశాల ఆవరణలో మునగ ,జామ , చింత చెట్టు ,కరివేపాకు లాంటి చెట్లను నాటాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘోత్తం



రెడ్డి, తోపాటు మండల ప్రత్యేక అధికారి , ఎంపిడిఓ , ఎమ్మార్వో , ఎంఇఓ ఇతర ముఖ్య అధికారులు, హాజరు కాగా పాఠశాల ప్రిన్సిపాల్ అనితాదేవి అధ్యాపకులు హాజరుకాగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి సంతాజి మాజి సర్పంచ్ యాదగిరి గౌడ్ గోలి రాజేశ్వరరావు శనిగరం వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిన్నింటి సుస్మ రెడ్డి డాక్టర్ రమేష్ గొర్రె మహేందర్ గూడెల్లి నవీన్ కుమార్. అక్తర్ అలీ అంబాల శ్రీకాంత్. శీలం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఏసిపిని కలిసిన జిల్లా పద్మశాలి సంఘం నాయకులుకార్తీక మాస వనభోజనాలకు అనుమతిని కోరిన జిల్లా నాయకులు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం కార్తీక వన భోజనాల ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ను మట్టేవాడ వారి కార్యాలయంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అనుమతి కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కార్తీక మాసంలో పద్మశాలి కార్తీక వన భోజనాల కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించ బడుతున్నదని ఎప్పటిలాగే ఖిలా వరంగల్ కోట వాకింగ్ గ్రౌండ్ లో ఈ నెల 24/11/2024 ఆదివారం రోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పూజలు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథులకు సన్మానం, ప్రముఖ పద్మశాలి సినీ ప్రముఖుల చే ఆట పాటలతో పాటు అన్న ప్రసాద వితరణ సుమారు 5 వేల మందికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి రాజకీయ ప్రముఖులు, మంత్రివర్యులు, మేయర్ తో పాటు రాష్ట్ర, జాతీయ పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. అందుచేత సమావేశ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్, పట్టణ అధ్యక్షులు దేవులపెల్లి మూర్తి, ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, సిటి వైస్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత, బైరి శ్యామ్, నరేష్ చంద్ర భరత్, చిలువేరు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## నాలాను ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ఐనవోలు,ప్రభాతవార్త

వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పంతిని గ్రామ శివారులో సర్వే నెం బర్ 322లో ఉన్న నాలా వాగు,ప్ర భుత్వ భూమి ఆక్రమించుకున్న వ్య క్తిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కోరుతూ ఆ గ్రామ రైతులు మాజీ సర్పంచ్ బరిగెల సదానందం, ముంజ ఎల్లయ్య ,ముంజ ఉప్పల య్య ,ముంజ కుమారస్వామి ,బి ద్రు సతీష్ ,దాట్ల మహేష్ జన్ను సు రేష్,జన్ను ప్రణయ్ ,బరిగెల శివలు శనివారం డిప్యూటీ తాసిల్దార్ అని ల్ కు వినతి పత్రం అందజేశారు.అ దే సర్వే నెంబర్ లో ఉన్న నాల వా గుతో పాటు 1 ఎకరం ప్రభుత్వ భూ మి కర్మిళ్ళ విక్రమ్ రావు అక్రమంగా ఆక్రమిం చుకున్నారని వారు ఫిర్యా దులో పేర్కొన్నారు.అట్టి భూమిలో తప్పుడు సర్వే నెంబర్లతో అధికా రులు తప్పుదోవ పట్టించి సదర్ వ్యక్తి పట్టా చేసుకున్నారని ఫిర్యా దులో ఆరోపించారు.నాలా వాగు ఆక్రమణకు గురికావడం వల్ల వర్షా కాలం వస్తే రహదారిపై వరద నీరు ప్రవహించడంతో పాటు వాగు మీద ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెం దిన రైతులు ఇబ్బంది పడుతున్నా రని పేర్కొన్నారు.ఇటీవల ఇరిగేషన్ అధికారులు,ఎమ్మార్వో, ఎస్సై,మం డల పంచాయతీ అధికారులు సై తం ఫీల్డ్ మీదికి వచ్చి నాలాకు ఇరు వైపులా 46 మీటర్లు తీయాలని హ ద్దులు నిర్ణయించినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందం గా ఉందని వివరించారు.సర్వే నెం బర్ కు సంబంధించి పోలియో పహా నిలు,13జను పరిశీలించి ఆక్రమిం చిన సదర్ వ్యక్తిపై చర్యలు తీసు కోవాలని వారు కోరారు.



## మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

ఐనవోలు,ప్రభాతవార్త

ప్రముఖ శైవక్షేత్రమైన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శనివారం మాససంక్రమణ సంద ర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రుద్ర హోమం ,గొల్లకేతమ్మ, బలిజ మేడాలమ్మ స మేత మల్లికార్జున స్వామి కళ్యాణం ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో దేవాలయ ముఖ్య అర్చ కులు ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ అర్చక పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం భాను ప్రసాద్ శర్మ ,అర్చ క,సిబ్బంది పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఐనవోలు,ప్రభాతవార్త

ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 8 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఐన వోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ శనివా రం తెలిపారు.ఎస్సై తెలిపిన వివ రాల ప్రకా రం వనమాలకనపర్తి గ్రా మంలో అనుమతులు లేకుండా ఇ సుక రవా ణా చేస్తున్నారని నమ్మద గిన సమాచారం మేరకు సిబ్బంది తో అక్కడికి చేరుకొని 8 ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలిం చినట్లు తెలిపారు.ట్రాక్టర్ల యజమా నులతో పాటు డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎ స్సై తెలిపారు. అక్రమ ఇసుక రవా ణాకు ఎవరైనా పాల్పడితే చట్టప రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# వరంగల్ వార్త

## మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి

ఐనవోలు,ప్రభాతవార్త

మండలంలోని కక్కిరాలపల్లి గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో డిఎం ఎఫ్ టి నిధుల కింద రూ.4,50,00 0లతో బాలికల కోసం నిర్మించిన




నాలుగు టాయిలెట్లు పూర్తి కాగా శనివారం అందుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీని గుత్తేదారు జిల్లా రమేష్ బాబు అమ్మ ఆదర్శ పాఠ శాల చైర్మన్ గుండపు సుభద్రకు అ ప్పగించారు.ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణ,ఏఎంసీ చైర్మన్ సుభద్ర గుత్తే దారు రమేష్ ను శాలువాతో సత్క రించా రు.విద్యార్థినిల టాయిలెట్ల కోసం ప్రత్యేక చొరవ చూపి నిధు లు మం జూరు చేసిన అప్పటి కలె క్టర్ సిక్తా పట్నాయక్ కు ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశం లో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నా రు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం: బిఆర్ఎస్

వేలేరు నవంబర్ 16 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. శనివారం రోజున మండల ఇంచార్జ్ భూపతి రాజు ఆధ్వర్యంలోబిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ లో మాటా



డుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనుచరులు మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తో పాటు టిఆర్ఎస్ నాయకుల పై అవగాహన లేదని అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని టిఆర్ఎస్ పార్టీ బిక్ష వలనే పదవులు అనుభవిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏ ఒక్క కార్యక్రమం సక్రమంగా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చాడ సరిత మోజీ వైస్ ఎంపీపీ సంపత్ మాజీ సర్పంచ్ మాధవరెడ్డి ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## గ్రూప్3 పరీక్షా కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

ప్రభాత వార్త పోచమ్మ

మైదాన్ కార్పొరేషన్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించాబడే గ్రూప్ 3 పరీక్ష కేంద్రల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఓ ప్రకటనలో తెలిపారు. నేటి నుండి రెండు రోజుల పాటు కమిషనరేట్ పరిధిలో 127 కేంద్రాల్లో నిర్వహించబడే గ్రూప్ 3పరీక్షలను సజావుగా నిర్వహించేందుగాను 17,18 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో వుంటుంది. ఈ సందర్భంగా సభలు, సమావేశాలు, ర్యాలీ, ఊరేగింపులు, ధర్నాలు నిషేదించబడ్డాయి.అలాగే పరీక్షా కేంద్రల పరిసరాల్లోని పరీక్ష జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయల్సి వుంటుందని ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన జిల్లా రోల్ అబ్జర్వర్

*జనగామ టౌన్, నవంబరు 16 (ప్రభాతవార్త) :* 2025సంవత్సరానికి సంబంధించిన ప్రత్యేక సవరణ కార్యక్రమం పర్యవేక్షించడానికి జనగామ జిల్లా రోల్ అబ్జర్వర్ ఐషా మస్రత్ ఖానమ్ ఐఏఎస్ శనివారం జిల్లాలోని పలు పోలింగ్‌స్టేషన్‌లను సందర్శించారు. ఈసందర్భంగా జనగామ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్‌స్టేషన్లు, పెంబర్తి గ్రామంలోని పోలింగ్‌స్టేషన్ నంబర్ 275, 276, అలాగే జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ హైస్కూల్‌లోని పోలింగ్‌స్టేషన్ నెంబర్ 245, 246, 257ను రోల్ అబ్జర్వర్ పరిశీలించారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జడ్పీహెచ్ఎస్(బాలికలు) పోలింగ్‌స్టేషన్లు 118, 119ను పరిశీలించారు. ఈసందర్భంగా



బూత్‌స్థాయి అధికారులతో అబ్జర్వర్ మాట్లాడి ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అందిన క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిశీలించారు. జనవరి 1, 2025నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిశీలించేటప్పుడు ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా అందించిన మార్గదర్శకాలను అనుసరించాలని సూచించారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు, తహసీల్దార్లు, జిల్లాలోని అన్ని రాజకీయపార్టీ ప్రతినిధులతో కలిసి సమగ్ర ఎన్నికల రోల్‌నిర్వహణకోసం న వ ా క ర ి ం చ ా ల ్ స ి ం ద ి గ ా ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో జనగామ గోపిరాం, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, జనగామ తహసీల్దార్ హుస్సేన్, స్టేషన్‌ఘనపూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం



## సమగ్ర కుటుంబ సర్వే తీరుపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలోని చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ పరిధిలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్యుమరేటర్‌లు సర్వేచేసే విధానం, ఫార్మ్‌లలో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించి గ్రామపరిధిలో 1097గృహాలు ఉన్నాయని, వీటిని తొమ్మిది ఎన్యుమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే చేసేందుకు తొమ్మిది మంది ఎన్యుమరేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 673కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని, సేకరించిన సమాచార ఫార్మ్‌లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ సరస్వతి, ఏంపీవో మధుసూదన్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# జీడికల్ దేవస్థానానికి పూర్వ వైభవం

**- 50లక్షలతో విద్యుత్, తాగునీరు, రహదారుల సౌకర్యాలు**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* లింగాలఘణపురం మండలంలోని జీడికల్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్లను నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఈనెల 19న స్వామివారి ఎదుర్కోలు, 20వ తేదీన స్వామివారి కళ్యాణ మహోత్సవం, 21వ తేదీన రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆయా తేదీలలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పురస్కరించుకుని గుట్టపై ఉన్న గుండంను, కళ్యాణం కొరకు చేపట్టిన ఏర్పాట్లను భక్తులకోసం నిర్మించిన చలువ పందిళ్లను,



పార్కింగ్ ప్రదేశాలను, లైటింగ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా విద్యుత్ అభివృద్ధి పనులను సెంట్రల్ లైటింగ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో గోపిరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జీడికల్ దేవస్థానం ఎంతో ప్రాశస్త్యం కలదని, గతంలో యాదగిరి గుట్ట కంటే జీడికల్లు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు భక్తులు అధికంగా వచ్చే వారన్నారు. జీడికల్ దేవస్థానం ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఆర్టీసీ బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. సత్రాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని, ఉచిత భోజన వసతికి కృషి చేస్తానన్నారు. ఆలయ పరిసరాలను తీర్చిదిద్దుతానని, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తానన్నారు. సమీక్ష సమావేశంలో ఏసీపీ భీమ్‌శర్మ, ఇన్‌చార్జి తహసీలానదర్ అండాలు, డీపీవో స్వరూప, ఎస్ఈ ఎలక్ట్రిసిటీ వేణుమాధవ్, పంచాయతీరాజ్ డీఈ రవీందర్, దేవాలయ ఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం

*పాలకుర్తి, నవంబరు 16 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొనగన్న మహిళలకు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అందచేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్‌శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి కడియం శ్రీహరి ఖబడ్దార్

*రఘునాథపల్లి, నవంబరు 16 (ప్రభాతవార్త) :*



నియోజకవర్గంలో దళితులను మోసంచేసి గద్దెనెక్కిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై ఆరోపణలు చేయడం మాను కొని నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని టీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కుమార్‌గౌడ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సవాల్ విసిరారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్నతల్లి లాంటి టీఆర్ఎస్‌పార్టీలో గెలిచి కాంగ్రెస్‌పార్టీలో కడియం శ్రీహరి చేరడం సిగ్గుచేటన్నారు. కడియం శ్రీహరి మేధావని అందరూ అంటారు కానీ కడియం శ్రీహరి తన సొంత ప్రయోజనాలకోసం పార్టీని వీడాడని ఎద్దేవాచేశారు. దేవాదుల సృష్టికర్త అనిచెప్పుకుంటున్న కడియం రిజర్వాయర్‌ల అభివృద్ధికి చేసిందేమీ లేదని, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయంలోనే రిజర్వాయర్లు ఏర్పాటుచేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు గడుస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదన్నారు. నియోజవర్గాన్ని టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే రాజయ్య అభివృద్ధి చేశాడని గుర్తుచేశారు. అభివృద్ధి ప్రధాత రాజయ్యపై కడియం శ్రీహరి చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ ఎం.విజయ్, నూనె ముంతల యాకస్వామి, ముక్క పరుశరాములు, బండికుమార్, జీడికంటి నాగరాజు, బాలరాజు, బాబురావు, కుమార్, గౌస్ పాల్గొన్నారు.

## నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబానికి స్పందించిన హృదయాలు

*బచ్చన్నపేట, నవంబరు 16 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన కర్రె శ్రీకాంత్ (15) గత రెండేళ్ళుగా బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతూ రెండుసార్లు ఆపరేషన్ చేసినా ఫలితం లకుండా పోయిందని, తిరిగి ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పగా వైద్యం ఖర్చుకు రూ.4లక్షలు అవుతుందని చెప్పడంతో నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వైద్యంకోసం దాతలు ఎవరైనా ఆర్థికసాయం అందించాలని ప్రాధేయపడుతున్న తరుణంలో శ్రీకాంత్‌తోపాటు వారి పరిస్థితి ని చూసి మేముసైతం అండగా ఉంటామని సాయం చేస్తామని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా పంపిన వీడియో క్లిప్పులను అప్‌లోడ్‌చేయగా దాతలు ఫోన్‌పే గుగూల్‌పే ద్వారా రూ.61,550 లను శ్రీకాంత్ కుటుంబానికి అందచేసి వారికి మనోధైర్యాన్ని నింపారు. ఎవరైనా శ్రీకాంత్ కుటుంబానికి అండగా నిలవాలని తమవంతు సహకారంగా 9652700712నంబర్‌కు గుగూల్ పే లేదా పేటీఎం ద్వారా ఆర్థికసాయం అందించాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

*రఘునాథపల్లి, నవంబరు 16 (ప్రభాతవార్త) :* మండలంలోని వెల్ది గ్రామానికి సఫాయిగా రెండు దశాబ్దాలకు పైగా సేవలు అందించి ఇటీవలే మృతిచెందిన కొయ్యడ అబ్బసాయిలు అదే గ్రామానికి చెందిన రెడ్డీస్ హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ సంఘం తరుపున రూ.10వేలు వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, మాజీ వార్డుసభ్యులు దర్శనాల రవి, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కొయ్యడ స్వామి, రెడ్డీస్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు పెండ్లి చంద్రశేఖర్, కోశాధికారి రంజిత్, ఉపాధ్యక్షులు పెంతల సందీప్, కుమార్, శివయ్య, యాదగిరి, ఎల్లయ్య, సింగపురం అఖిల్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఇంచార్జి డివిజన్ అధ్యక్షులు సోల్తి సారయ్య అన్నారు. రాష్ట్రంలో విద్యా బకాయిలను చెల్లించాలని కోరుతూ సోల్తి సారయ్యతో పాటు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేషంలు శనివారం నర్సంపేట ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ఇప్పటికి చెల్లించలేదు. ఇది విద్యార్థుల భవిష్యత్తు కాలరాయడమే అవుతుందన్నారు. పెరిగిన నిత్యవసరాల వస్తువుల ధరల అనుగుణంగా విద్యార్థుల



స్కాలర్‌షిప్‌ను 5500 నుండి 20000 రూపు పెంచుతూ వెంటనే విడుదల చేయాలన్నారు. కులగణన సమగ్రంగా, శీఘ్రంగా లెక్కించి దీనికి చట్టబద్ధత కల్పిస్తూ, బహిరంగ వరచాలని, జనాభా దామాషా ప్రకారం విద్య, వైద్య, పంచాయతీ, సార్వత్రిక ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించాలని, మెరుగైన విద్య కోసం ప్రైవేటు కళాశాలలను ఎయిడెడ్ కళాశాలలుగా గుర్తించి, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలన్నారు. ఇప్పటి వరకు బడ్జెట్ రూపంలో ఏయే పద్దుల క్రింద ఎంత బడ్జెట్ ఖర్చు పెట్టారో ఆర్థిక శాఖాధికారులు శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గండు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తి రవి, పట్టణ ఉపాధ్యక్షులు చీర వెంకట్‌నారాయణ, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు పంజాల వెంకట్, ఖానాపూర్ మండల అధ్యక్షులు ముద్దంగుల సంపత్, బీసీ జిల్లా నాయకులు గోపగాని వెంకన్నగౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, నర్సంపేట టౌన్ యూత్ నాయకులు సోల్తి అనిల్, బైరి నాగరాజు, మనోహర్, సోల్తి మధు, ఊర్గుల రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



ఓల్డ్ జీప్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చలపర్తి గ్రామ నివాసి కుంటమల్ల గణేష్ ప్రమాదవశాత్తు మృతిచెందడంతో అసోసియేషన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 34400 రూపాయలను అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో వారికి అందించారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటామని వారు భరోసానందించారు. ఈ కార్యక్రమంలో జీబుడ్రైవర్స్ అండ్ ఓనర్స్ సభ్యులు నాగిశెట్టి ప్రవీణ్, వర్రంకి వేణు, తాళ్లపెల్లి స్వామి, నామోజు కేదారి, పస్తం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



పట్టణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పమాలాదారులు, భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణంలో వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీ.శే శింగిరికొండ రామాంజనేయులు ముప్తా నిర్వహణలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం మహా అన్నదానంలో దాతలుగా వచ్చిన భక్తులు ఒడెల సాంబయ్య సుభద్ర సందీప్, చెరుకూరి రాజమౌళి సునీత లక్ష్మీప్రసాద్, బైరి విఠల్ వసంత ప్రసన్న కుమార్, తేజస్విని ప్రశాంత్, గోడిశాల భిక్షపతి సరోజన కిరణ్ కుమార్ స్వాతిలు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షులు చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోషతో జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజుతో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము శ్రీధర్, మర్రి రాజు, మాలదార స్వాములు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నెక్కొండ, నవంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని అమీన్‌పేట గ్రామ మాజీ సర్పంచ్ ముసిపట్ల రామక్క అనారోగ్యంతో మృతిచెందగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రామక్క భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మాజీ సర్పంచ్ హనుమంతరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుల్ల సుధాకర్, డెక్క సాంబరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి గిరిజనులను తక్షణమే విడుదల చేయాలి

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసిన లంబాడి గిరిజనులను వెంటనే విడుదల చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీల పేరుతో అన్యాయంగా లంబాడీల భూములను గుంజుకొని వారిపై నిర్బంధం ఏర్పాటు చేసి బలవంతంగా భూములను లాక్కొని కేసులు బనాయించి జైలుకు పంపించారని తక్షణమే ఎంతమంది లంబాడి గిరిజనులనైతే జైలుకు పంపించారో తక్షణమే వారిని జైలు నుంచి విడుదల చేయాలన్నారు. లంబాడీల ఓట్లతో గెలిచి ముఖ్యమంత్రి అయిన సంగతిని మరిచిపోయిన రేవంత్ రెడ్డి ఇవాళ లంబాడీలపైనే కోరాడ దులిపిస్తున్నారన్నారు.ఇది నీకు తగున ఆ ప్రాంతల్లో పోలీస్ మిలిటరీ ప్రవారాలను శిబిరాలను తక్షణమే తండాల నుండి ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాటోత్ తిరుపతినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య జగన్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బోడ మురళీనాయక్, రవి, రాజు పాల్గొన్నారు.

## ముదిరాజ్ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త



ముదిరాజ్ హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం శ్రామి కుడిలా పాటుపడాలని మత్స్య సహకార సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళి ముదిరాజ్, ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్‌లు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉత్సవాలు ఈ నెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా అనే పేరుతో గ్రామ గ్రామాన ముదిరాజ్ కులస్తులు ప్రతి గ్రామంలో ర్యాలీ జెండా ఆవిష్కరణ చేయాలన్నారు. హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, గౌరవ అధ్యక్షులు జినుకల కొమ్మాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం, అధ్యక్షురాలు గోనెల పద్మ, జిల్లా నాయకులు గుంటుక సోమయ్య, గోనెల నరహరి, పిట్టల రాజు, మండల అధ్యక్షుడు నూనె నర్సయ్య, తోట సాంబయ్య, కొత్తూరు రామ్మోహన్, కంబాల కోటి, సార రాములు, తుమ్మలపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జాతీయ సదస్సుకు శ్రవణ్‌కి ఆహ్వానం


నెక్కొండ, నవంబర్ 16, ప్రభాతవార్త



సిసిఐ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ వినియోగదారుల సదస్సులో పాల్గొనేందుకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వినియోగదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్‌కి ఆహ్వానం అందింది. కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఆధ్వర్యంలో వినియోగదారుల ప్రతినిధులు జాతీయ సదస్సు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 53 మంది ప్రతినిధులు తొలి రోజు సమావేశాలలో పాల్గొంటున్నారని, జాతీయ ప్రతినిధుల మండలి సమావేశానికి హాజరు కావాల్సిందిగా సిసిఐ నుండి తనకు తొలిసారి ఆహ్వానం లభించడం సంతోషంగా ఉందని సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్ తెలిపారు. తొలి రోజున జాతీయ ప్రతినిధుల మండలి సమావేశం జరుగుతుందని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ఏడాది పొడవునా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి రూట్ మ్యాప్ పొడవునా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి రూట్ మ్యాప్ ఖరారు చేస్తారన్నారు. రెండో రోజు 19వ తేదిన వినియోగదారుల హక్కులపై జాతీయ సదస్సులో ఆహారకల్తీ లేని ప్రభుత్వ విధానాలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల బాధ్యతలు ప్రధాన అంశంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్రభుత్వ రంగ సంస్థలైన పౌరసరఫరాల శాఖ, లీగల్‌మెట్రాజీ, ఆహార కల్తి నిరోధక శాఖ, ఐసీడీఎస్, అగ్‌మార్క్, ఔషధ నియంత్రణ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ల ముఖ్య పాత్రలపై సదస్సు జరుగనున్నదని తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు దొర్లకుండా చేయాలని ఎంపీడీవో డా. అరుందతి అన్నారు. మండలంలోని శివాజీనగర్, గిర్నిబావి, తిమ్మంపేట గ్రామంలో శనివారం సమగ్ర కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేను ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం తీసుకోవాలన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుని ఇంటికి వెళ్లి నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమనేటర్ రజిని, వెంకట్‌రామ్‌రెడ్డి, సృజన, పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్, కారోబార్‌లు అశోక్‌రెడ్డి, ముస్కు రాజు, సిబ్బంది కోమల, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి భూపాల్‌పల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్‌గా మధుకర్ రెడ్డి

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గా బెతెల్లి మధుకర్ రెడ్డి టీవీని నియమించినట్లు ఆ యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నరసింహారెడ్డి ప్రకటించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యాలయంలో శనివారం నియామక పత్రాలను మధుకర్ రెడ్డికి అందజేశారు. ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు నరసింహారెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో కార్మిక రంగ సమస్యలను పరిష్కరించడంలో ఐఎన్టియుసి ముందంజలో ఉందని రానున్న రోజులలో కార్మిక సమస్యలను పరిష్కరించడం కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని ప్రకటించారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో ఐఎన్టీయూసీ




పోరాట ఆందోళన కార్యక్రమాలను నిరంతరం సెక్రటరీ జనరల్ ప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని హక్కులను సాధిస్తామని నరసింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పి ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య ,జెట్టి శంకర్ ,భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి, నాయకులు బొడ్డు అశోక్, ఎస్.కె హుస్సేన్ ,కుడిదల రాయమలు ,గంధం సంతోష్ ,ఎం శ్రీనివాస్ ,శ్రావణ్ ,కర్ర సంతోష్ ,భారత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తా.....భూపాలపల్లి ఏరియా సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని ఐఎన్టీయూసీ నూతన బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి వెల్లడించారు. శనివారం పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో నియామక పత్రాలను కేంద్ర కమిటీ నాయకుల నుండి తీసుకున్నానంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్మిక సమస్యలను పరిష్కరించుటకు నిరంతరం అందుబాటులో ఉండి సాధించుటకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ , తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## వికలాంగుల విద్యార్థులకు విద్యుత్ శాఖ ఉద్యోగుల చేయూత

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హెచ్ ఎం ఆర్ డి ఎస్ వికలాంగుల పాఠశాలలో చదువుతున్న వికలాంగుల విద్యార్థులకు విద్యుత్ శాఖ కు చెందిన అధికారులు ప్రతినెల రూ. 20 వేలను అందించుటకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా శనివారం భూపాల్ పల్లి ఏరియా సర్కిల్ ఎస్సీ మల్హార్ నాయక్, డి ఈ పాపిరెడ్డి, ఏవో రాజకుమార్ 20వేల చెక్కును వికలాంగుల పాఠశాల కరస్పాండెంట్ రజితకు అందజేశారు. విద్యుత్ శాఖ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు వికలాంగుల విద్యార్థులకు ప్రతినెల 20వేలను అందించుటకు ముందుకు వచ్చినట్లు ఎస్సీ మల్హార్ నాయక్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమల్లో వేగం పెంచాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు


భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో వేగం పెంచాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో పైళ్ల శాంతికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల విషయం ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న రీతిలో అమలవుతున్నాయన్నారు.తక్షణం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని, పంటల బీమా పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పించన్ల పెంపు లాంటి హామీల అమలుకు తక్షణం పూనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో పాలక, ప్రతిపక్షాల ఆరోపణలు, ప్రత్యా రోపణలు, దూషణలకే ఎక్కువ సమయం వృధా అయిందని, ప్రజల సమస్యలపై చర్చ అంతంత మాత్రంగానే జరిగిందన్నారు. అసెంబ్లీ సమావేశాలు తీరు మారాలని, అర్థవంతమైన చర్చలకు, శాసనసభ వేదికగా ఉండాలని, అప్పుడే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన ప్రభుత్వానికి సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, పైండ్ల శాంతి కుమార్, మామిడాల సమ్మి రెడ్డి, పరామండ్ల రాజయ్య, పెంట రవి, కోరిమి సుగుణ, సోతుకు ప్రవీణ్ కుమార్, రాజయ్య, నభీ, జోసెఫ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి అధ్యక్షున్ని కలిసిన భూపాల్‌పల్లి ఎమ్మెల్యే

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం హనుమకొండలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. శనివారం హనుమకొండ నయీంనగర్ లోని ఓ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గారికి పూల బొకే అందించి, శాలువా కప్పి స్వాగతం పలికిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు లకు ఎమ్మెల్యే శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం, ఈనెల 19వ తేదీన హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో నిర్వహించతలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ సభపై మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ల తో నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలను తీసుకువచ్చేలా చూస్తానని అన్నారు. అందుకోసం ఈరోజు నుండే అన్ని మండలాల వారీగా కాంగ్రెస్ నేతలతో సమావేశాలను ఏర్పాటు చేసుకుని జన సమీకరణకు సమాయత్తం అవుతామని టీపీసీసీ చీఫ్ కు ఎమ్మెల్యే వెల్లడించారు.

## మానవత్వం చాటుకున్న హైటెక్ కాలనీ వాసులు

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాత వార్త




భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరు నగర్ హైటెక్ కాలనీ వాసులు మానవత్వమును చాటుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్ బిసి కాలనీలో నివాసం ఉంటున్న గర్మిళ్ల రమేష్ భార్య రజిత ఈనెల 8వ తేదీన చనిపోవడం జరిగింది. రమేష్ బీసీ కాలనీ మెయిన్ రోడ్ లో సెలూన్ ని నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. గత కొన్ని రోజుల క్రితం రమేష్ భార్య అయిన రజితకి కుక్క కరవడంతో యశోద ఆస్పటల్ లో వైద్యం చేస్తుండగా కోమాలోకి వెళ్లి, బాడీ అంత విషమించి ఆమె చనిపోవడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న సమీప కాలనీవాసులు 26 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించి పరామర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తూడి భాస్కర్ రెడ్డి,బొమ్మకంటి పవన్, సామల లక్ష్మా రెడ్డి,క్యాతం సతీష్ కుమార్, కుప్పాల ప్రబాకర్,పిన్నింటి శ్రీనివాసరావు, రత్నం రోషి రెడ్డి, గోపతి రాజు,తోటపల్లి వైకుంఠం చల్ల రవీందర్ రెడ్డి పసునూటి సుమన్,పోతునూరి శశికాంత్, పంచానేని రాము తదితరులు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

## తెల్ల కోటు రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతను సూచిస్తుంది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

వైద్యులు, వైద్య విద్యార్థులు ధరించేటువంటి తెల్ల కోటు రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతను సూచిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జరిగిన వైద్య విద్యార్థులకు తెల్ల కోటు వేడుక జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థునుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు వైద్య విద్యార్థులు శ్రీకారం చుట్టాలని సూచించారు. వైద్యులు ధరించే తెల్ల కోటు సేవా గుణం, నిబద్ధతకు ప్రతీక అని అన్నారు. తెల్లటి కోటు కృషి, అంకితభావం, అభిరుచిని సూచిస్తుందన్నారు. వైద్య వృత్తి నైపుణ్యం, నైతికత, రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు. తెల్లటి కోటు చూడడానికి సింప్లిసిటిగా ఉన్నా అది కలిగి ఉన్న జ్ఞానం వెలకట్టలేనిదని అన్నారు. ఈరోజు ఇక్కడ జరుపుకుంటున్న తెల్లకోటు వేడుక వైద్య విద్యార్థుల జీవితాల్లో మరిచిపోలేని రోజు అని అన్నారు. తెల్లకోటు వేడుకలు జరుపుకోవడం వైద్య కళాశాలల్లోనే కాకుండా ఆరోగ్య సంబంధ రంగాల్లో ఆనవాయితీగా మారిందన్నారు. వైద్య విద్యార్థులు జీవితంలో గొప్ప డాక్టర్లుగా రాణించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# మానవాళికి సవాలుగా మారుతున్న గడ్డిమందును నిషేధించాలి

మహబూబాబాద్ టౌన్,నవంబర్16,(ప్రభాతవార్త): మానవాళికి సవాలుగా మారుతున్న గడ్డిమందును నిషేధించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు కోరారు. శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుపు సంహారక సమ్మేళనం అయిన గ్లైపోసెట్ గడ్డి మందు రాష్ట్రంలో ప్రతియేటా వందలాది మంది ప్రాణం తీస్తూ భూసారాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 1968 ప్రకారం ఏ



మందునైనా కేవలం 60రోజులు మాత్రమే నిషేధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందన్నారు. దీర్ఘకాలం నిషేధించే అధికారం మాత్రం కేంద్రప్రభుత్వ పరిధిలో ఉండడం గమనార్హం అని పెర్కొన్నారు. తెలంగాణలోనే ఈ మందు వాడకం ఎక్కువగా ఉందని విచ్చలవిడి అమ్మకాలను నియంత్రిస్తూ ఈ మందు వాడకం వల్ల కలిగే దుష్ప్రచారాలపై ఎప్పటికప్పుడు చైతన్య సదస్సులు నిర్వహించాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని గుర్తుచేశారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ఈ సమస్యపై దృష్టిసారించి గ్లైపోసెట్ గడ్డిమందును నిషేధించి ప్రజల ప్రాణాలను, భూసారాన్ని, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని డిమాండ్ చేశారు.

## గ్రామసభను బహిష్కరించిన గ్రామస్థులు

కురవి,నవంబర్16,(ప్రభాతవార్త):



కురవి మేజర్ గ్రామపంచాయతీలో శనివారం జరిగే గ్రామసభను గ్రామస్థులు నారాయణ రాజేందర్‌కుమార్, బుక్క వీరయ్య, బుక్క నాగరాజు, లక్ష్మణ్ తదితరులు అధికారులు బహిష్కరించారు. అధికారులు సకాలంలో రాలేదని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురవి గ్రామపంచాయతీలో అధికారుల పాలన వచ్చిననాటి నుండి అభివృద్ది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. గ్రామంలో జరిగే ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని ఆరోపించారు. అధికారులు ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాతనే గ్రామ సభ నిర్వహించాలన్నారు.

**-పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి వివరణ:**

కురవి గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మిని వివరణ కోరగా సర్వే నిర్వహణ కారణంగా కొంత ఆలస్యమైందని రికార్డులను తీసుకొని వచ్చేసమయానికి వారు బయటకు వెళ్లినట్లు తెలిపారు. ఈ విషయాన్ని పై అధికారులకు వివరించగా మరో రోజు గ్రామ సభ నిర్వహిస్తామని అధికారులు తెలిపినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## రైస్ మిల్లులను వేలం వేయాలి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి**

కురవి,నవంబర్16,(ప్రభాతవార్త):



వేలాది టన్నుల కొద్ది బియ్యం కాజేసి కోట్ల రూపాయలు దండుకున్న రైస్‌మిల్లర్ల యాజమాన్యంపై కేసులు పెట్టి వారి ఆస్తులను వేలం వేసి రికవరీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు అందజేయగా వారు బియ్యాన్ని ప్రభుత్వానికి అందజే యకుండా 55కోట్ల విలువచేసే ధాన్యాన్ని అమ్ముకొని కోట్లు గడించారని వారిపై తూతూ మంత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పటికైనా దృష్టిసారించి మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఆస్తులు జప్తుచేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, పొలెపాక వెంకన్న, ఎం.డి రషీద్, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

## మిర్చిపంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

గార్ల, నవంబర్16 (ప్రభాతవార్త): మిర్చిపంటలో వ్యాపించే కొమ్మకుళ్ళు నివారణకు సమగ్రసస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్దతులు అవలంభించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల రైతులకు సూచించారు. మండల పరిధి చిన్నబంజర పుల్లూరు శివారు మిర్చిపంటలను మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, విస్తరణ అధికారులతో కలిసి సందర్శించి పంటలను పరిశీలించి రైతులకు పలు సలహా, సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు కోయానోఫోర కొమ్మకుళ్ళు నివారణకు అజాక్సిస్ట్రోబిన్, టెబుకోనాజోలు మిశ్రమాలను 25ంమి.లీ ఎకరానికి, లేదా క్లోరోతలోనిల్, డైఫెన్కోనాజోలు మిశ్రమంను 400మి.లీ, లేదా కాపర్‌ఆక్సీ క్లోరైడ్ మరియు ప్లాంటోమైసిన్‌ను కలిపి వారంవ్యవధిలో తెగులు ఉధృతి తగ్గేంత వరకు మార్చి పిచకారి చేయాలన్నారు. తెగులు నివారణ వరకు యూరియాను వాడరాదని సూచించారు. నల్లతామర పురుగు అరికట్టడానికి మిర్చితోటలో తెలుపు, నీలి, పసుపురంగు అట్టలను ఎకరాకు 20 అమర్చుకోవాలని, దీంతో రసంపీల్చే పురుగులు సమర్ధవంతంగా అరికట్టవచ్చని అన్నారు. మందులు పిచకారి చేసే సమయంలో సరియైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మండల విస్తరణ అధికారులు కె.పూజిత, రైతులు భావ్‌సింగ్, తదితరులున్నారు.

## మృతికి కారకులైన దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి

**-జాతీయ ఎస్టికమీషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్**


గార్ల, నవంబర్16 (ప్రభాతవార్త):



మండల పరిధి సీతంపేట గ్రామంలో గత అక్టోబర్ 20న ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న అదేగ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు గుమ్మడి మహేష్‌ను హత్యచేసిన, సహకరించిన దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని జాతీయ ఎస్టికమీషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం సీతంపేట గ్రామంలో మృతుడి కుటుంబాన్ని ఆయన నాయకులతో కలిసి సందర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి, హత్య జరగడానికి గలకారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసి యువకుడు హత్యకు గురై నెలరోజులు కావస్తున్నా విచారించి దోషులను అరెస్ట్ చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యకు పాల్పడిన, సహకరించిన వారిని వెంటనే అరెస్ట్ చేసి దోషులను చట్టరిత్య చర్యలు చేపట్టాలన్నారు. ఆదివాసీ యువకుడు ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు కేసుకింద చంపబడితే బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం ఎందుకు అందించలేదని జిల్లా కలెక్టర్‌ను ఫోన్‌లో అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, గార్ల బయ్యారం సిఐ రవికుమార్, గార్ల బయ్యారం ఎస్సైలు జీనత్‌కుమార్, ఎస్సిమైనార్టి రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, గ్రామపెద్దలు మోహన్‌రెడ్డి, సీతంపేట మాజీఎంపిటిసి గుండెబోయిన నాగమణి, కొనకంచి రామకృష్ణ, గుగులోత్ వీర్యానాయక్, ఈసం.వెంకన్న, పెనక దుర్గారావు, గుగులోత్ దేవా, తదితరులున్నారు.

## ఘనంగా టిఎస్‌టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివనాయక్ జన్మదిన వేడుకలు

గార్ల, నవంబర్16 (ప్రభాతవార్త): టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాళోత్ శివానాయక్ జన్మదినవేడుకలు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధి సీతంపేట గ్రామంలో ఆయన నివాసంలో మండల పరిధి సంఘం నాయకులు, ఉపాధ్యాయులు సమక్షంలో ఆయన జన్మదిన కేక్‌ను కట్‌చేయగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా భవిష్యత్‌లో ఆయురారోగ్యాలు కలిగి సంఘంలో మంచి ఉన్నత పదవులు అలంకరించి సంఘం మరింత బలోపేతానికి కృషి చేస్తు విద్యాసేవలో ముందుకు సాగాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగావతి భాస్కర్ నాయక్, మండల అధ్యక్షులు వీరునాయక్, మండల ప్రధాన కార్యదర్శి శివాజీ, ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగయ్య, ఆదివాసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్రనాయకులు మోకాళ్ళ రామచంద్రు, మండలంలోని ఉపాధ్యాయులు బి.శివ, శ్యాం, పిఈటిశ్రీను, భోజ్య, ప్రసాద్, భూక్యా, హనుమంతు, వీరన్న, రమేష్, గంటేశ్రీను, బి.శ్రీను, నరేష్, కంప్యూటర్ రమేష్, సర్దార్, జి.వీరభద్రం, ప్రసాద్, శ్రీనివాస్, పడితియా, ఈరా, రమేష్, కుటుంబరావు, ఆశ్రమపాఠశాల రాము, కోటయ్య, మోహన్, భూక్యశ్రీను, అజ్మీరరవి, బాణోత్ శంకర్, తదితరులున్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## జిల్లా మహాసభలకు వెళ్లిన సిపిఐ(ఎం)ప్రతినిధులు

మరిపెడ,నవంబర్16,(ప్రభాతవార్త):



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభలో డోర్నకల్ పట్టణంలో జరుగుతుండగా ఎంపికైన సభ్యులు మరిపెడ నుండి తరలివెళ్లారు. శని, ఆదివారం రెండురోజుల పాటు జరిగే ఈ మహాసభలను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణాల రాజన్న, జిన్నా లచ్చయ్య, రాజశేఖర్, రమేష్, మమత, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

మహబూబాబాద్,నవంబర్16,(ప్రభాతవార్త):



ఈ నెల 18న సోమవారం జరిగే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే, గ్రూప్-3 పరీక్షల కారణంగా అధికారులు, సిబ్బంది విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి ధరఖాస్తులతో ప్రజలు సోమవారం కలెక్టరేట్‌కు రావోద్దని సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్16,(ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం సిగ్నల్‌కాలనీ, ఇందిరాకాలనీ సబ్‌సెంటర్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో పిల్లలకు భోజనం బాగా ఉడికించి పెట్టాలన్నారు. డ్రైనేజీని పరిశీలించి టిమోఫాస్ బ్లీచింగ్ వేయించినట్లు తెలిపారు. మందులు ఉన్నాయా లేవా అని వాటి కోసం ఇండెంట్ పెట్టి డిస్టిక్ డ్రగ్స్ స్టోర్ నుండి తెప్పుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి నర్మద, ఆశాలు శారధ, కళావతి, అంగన్వాడి టీచర్ సరిత, ఆయా భద్రమ్మలు పాల్గొన్నారు.

## ఇరువురి వ్యక్తులపై అట్రాసిటి కేసు నమోదు

చిన్నారావుపేట, నవంబర్ 16, (ప్రభాతవార్త): కులం పేరుతో దూషించిన ఇరువురి వ్యక్తులపై కేసు నమోదైనట్లు నెక్కొండ సిఐ చంద్రమోహన్ తెలిపారు. చెన్నారావుపేట ప్రాథమిక సహకార సంఘం శనివారం మధ్యాహ్నం రుణాల మంజూరి విషయంలో వాగ్వివాదం జరిగిందన్నారు. ఈ ఘటనలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ తనను సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశీ, కుసుమ నరేందర్‌లు కులం పేరుతో దూషించారన్నారు. బాధితులు గోపాల్‌నాయక్ ఫిర్యాదు మేరకు ఇరువురు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ పేర్కొన్నారు.

# నిరుపేదల కళ్లల్లో వెలుగులు

- చిరునవ్వుతో వైద్యసేవలు అందజేయాలి
- స్వచ్ఛందసంస్థల సేవలు అభినందనీయం
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :*
పినపాక ఏజెన్సీల్లో ఎన్నో స్వచ్ఛంద సంస్థలు నిరుపేదల కళ్లల్లో వెలుగులు నింపుతున్నాయని, స్వంత ఖర్చులతో నిరుపేదలకు కంటి ఆపరేషన్లు చేయడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నందు మారుతీ నర్సింగ్ కాలేజీ భద్రాచలం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం వారి సహకారంతో పుష్పగిరి కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం పట్ల స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో కంటి వైద్యసేవలు అందిస్తున్న నేత్ర వైద్యులు గంజికుంట్ల సంజీవరావుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం వైద్యం, విద్యకు పెద్దఎత్తున నిధులు వెచ్చించి ఖర్చుపెడుతుందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందుతున్నాయన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులపట్ల వైద్యులు, వైద్యసిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని, చిరునవ్వుతో వైద్యసేవలు అందజేయాలన్నారు. ఆస్పత్రిలో సదుపాయాల మెరుగుకోసం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు తీసుకువస్తానన్నారు. ఆళ్లపల్లి, గుండాల మండలాల్లోని ప్రజలకు కంటి ఆపరేషన్లు చేయించేలా స్వచ్ఛందసేవా సంస్థల నిర్వాహకులు చొరవ చూపాలన్నారు. అన్నివర్గాల ప్రజల ప్రేమాభిమానాలు పొందేలా పనిచేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆయన కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, డాక్టర్ గౌరీప్రసాద్, డాక్టర్ నరేష్, నేత్రవైద్యులు జి.సంజీవరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ నాయకులు శివసైదులు, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, ఆనంద్, బల్లెం సురేష్, రహీంపాషా, పాతూరి వెంకన్న, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## సబ్బండ వర్గాల పోరాటంతో మండలం ఏర్పాటు

**ఎంసిపిఐ కన్వీనర్ మొగిలి**

*ఇనుగుర్తి ప్రభాతవార్త నవంబర్ 16*



భారత మార్కిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఎం సిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ మద్రిపల్లి మొగిలి ఆధ్వర్యంలో పలు మండల కార్యాలయాలపై డిప్యూటీ తాసిల్దార్ ఆకుల రవికి తాసిల్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సబ్బండ వర్గాల పోరాటంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇనుగుర్తి మండలాన్ని ప్రకటించి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించిందని ఇదే ధోరణి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తూ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం తప్ప పూర్తిస్థాయి ఎమ్మార్వో లేకుండా ఇతర కార్యాలయాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని త్వరితగతిన కార్యాలయాలు పూర్తి చేయాలని ఎం సిపిఐ పార్టీ తరఫున రాతపూర్వక విజ్ఞప్తి చేశారు వారితోపాటు బిచ్చ నాయక్, లింభా, పతాని తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

- మణుగూరు ఏరియా గనులు, డిపార్ట్‌మెంట్ల అధికారులకు ఏఐటీయూసీ వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :*



సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ), గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ.. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల పెర్క్స్‌పై ఇన్‌కంటాక్స్‌ను కంపెనీ చెల్లించాలని అన్నారు. మణుగూరు ఏరియాలో సింగరేణి ఆస్పత్రి నందు గైనకాలజిస్టును నియమించాలని, ఏరియాలో ఏగ్రేడ్ ఎక్విప్మెంట్‌పై పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు డీ టూ సీ, సీ టూ బీ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. చేంజ్‌ఆఫ్ క్వార్టర్ల విధివిధానాలపై ఏరియా గుర్తింపు సంఘంతో సమావేశం ఏర్పాటుచేయాలన్నారు. ఏరియాలో కొత్తగా 250 క్వార్టర్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పీవీకాలనీలో అంతర్గతరోడ్లు వెంటనే నిర్మించాలని, స్ట్రీట్ లైటింగ్ మెరుగుపరచాలని అన్నారు. అన్ని సమస్యలు, డిమాండ్లపై మైన్స్, డిపార్ట్‌మెంట్ అధికారులకు మెమోరాండాలు అందజేసినట్లు, సమస్య పరిష్కారం చేయని ఎడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బ్రాంచి అసిస్టెంట్ సెక్రెటరీ మేకల ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీ జి.పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ గోలి గంగాధర్‌రావు, నంబూరి శ్రీనివాసరావు, ఎస్.కుమారస్వామి, సాయిప్రకాష్‌చారి, పాపారావు, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, నాగభూషణం, ఈసం శ్రీను, విజయ్‌కుమార్, సుధాకర్, వీఆర్ఎం.రెడ్డి, రమేష్, అక్బర్‌అలీ, వలీ, జానకీప్రసాద్, త్రినాద్, రమేష్, సురేష్, పరమేష్, కోటేశ్వరరావు, బిచ్చు, బైరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణంలో గార్డెన్ ఏర్పాటు

*అశ్వాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో పాఠశాల ప్రాంగణంలో గార్డెన్ ఏర్పాటు చేశారు. గార్డెన్ లో గులాబీ, మందార, చామంతి పూల మొక్కలతో పాటు, ఔషధ మొక్కలు తిప్పతీగ, రణపాల, కలబంద, తులసి, పైనాపిల్ మొక్కలు నాటారు. పాఠశాల ముందు భాగంలో నీ ప్రహరీ వెంట 20 కొబ్బరి మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపి వరప్రసాద్ సూచనల మేరకు, ఉపాధ్యాయులు డాక్టర్ వీరభద్రం, కృష్ణమూర్తిల ఆర్థిక సహాయంతో గార్డెన్ ఏర్పాటు చేశారు. గార్డెన్ ను సందర్శించిన పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గొడుగు వెంకన్న, ఎస్ఎంసి కో ఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న సంతోషం వ్యక్తం చేశారు.

## మున్సిపాలిటీ వర్కర్లకు ఏరియర్స్ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :*



మణుగూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 32నెలల ఏరియర్స్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కార్మికులతో మాట్లాడారు. మున్సిపాలిటీలో కమిషనర్లు మారుతున్నారే తప్ప కార్మికులకు ఇవ్వాల్సిన 32 నెలల ఏరియర్స్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కార్మికుల ఆర్థిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్ ఏరియర్స్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడిశాల రాములు, సీఐటీయూ నాయకులు పల్లపు నాగేశ్వరరావు, రమ, నర్సింహారావు, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై ధాన్యం అరబెట్టకుండా రైతులు సహకరించాలి

**సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్**

*ప్రభాతవార్త పినపాక,నవంబర్ 16.*



మండల వ్యాప్తంగా ధాన్యం పండించిన రైతులు రోడ్ల పై ధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదలకు కారణం కాకూడదని రైతులు ధాన్యాన్ని పొలాల్లోని ఆరబోసుకొని ప్రమాదాలు జరగకుండా సహకరించాలని ఇ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం పెట్రోలింగ్ చేసిన ఆయన రహదారిపై ధాన్యం ఆరబోసిన కుప్పలను పరిశీలించి రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల కలిగే ప్రమాదాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.రైతులు ఎవరైనా రోడ్డుపై ధాన్యం ఆరోబోయారదని హెచ్చరించారు. ఇప్పటికే ధాన్యం ఆరబోసు రైతులు వెంటనే రోడ్లపై నుంచి ధాన్యం కుప్పలు తీసివేయాలని తెలిపారు. వాహన దారులు ధాన్యం రాశులను చూడకుండా వాహనం నడిపే సందర్భంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నా యన్నారు. ముఖ్యంగా రాత్రీ వేలల్లో వాహన దారులు ధాన్యం కుప్పలను గ్రహించలేరు కాబట్టి రైతులేవ్వరు రోడ్ల పై ధాన్యాన్ని ఆరోబోయవద్దని కోరారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు వారికీ ప్రాణ నష్టం జరిగితే వారి కుటుంబాలు కుటుంబ పెద్దలను కోల్పోయే అవకాశం వుందని తెలిపారు. ప్రజలు,రైతులు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## గుండెపోటుతో వేములవాడలో డ్రైవర్ మృతి

*ఇనుగుర్తి ప్రభాతవార్త నవంబర్ 16*



మండల కేంద్రానికి చెందిన సీనియర్ డ్రైవర్ ఒరుగంటి సూరయ్య 55 వేములవాడలో గుండెపోటుతో మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన కథనం ప్రకారం తనకున్న కారు శుక్రవారం రాత్రి మండల కేంద్రానికి చెందిన భక్తులు కిరాయికి తీసుకు వెళ్లగా రాత్రి భోజనం చేసి పార్కింగ్ దగ్గర తన బండిలో నిద్రిస్తానని వెళ్లారని శనివారం ఉదయం నుండి ఎంతకు ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో వాహనం దగ్గరికి వెళ్లి చూడగా వాహనంలో విగత జీవిగా పడి ఉన్నాడని మృతునికి భార్య భారతమ్మ తో పాటు కుమారుడు రంజిత్ కూతురు రూప ఉన్నారు అందరితో కలివిడిగా ఉండే సూరయ్య హఠాన్మరణం తో గ్రామస్తులు తీవ్ర దుఃఖానికి లోనయ్యారు.

## అట్టహాసంగా ఈషా గ్రామీణోత్సవం క్రీడోత్సవాలు

*జనగామ టౌన్, నవంబరు 16 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని మినీ స్టేడియం ధర్మకంచలో ఈషా ఫౌండేషన్ వారు శనివారం ఏర్పాటుచేసిన 16వ గ్రామీణోత్సవం క్రీడోత్సవాల ప్రారంభానికి జనగామ ఏసీపీ పార్థసారథి, సీఐ దామోదర్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా క్రీడోత్సవాల్లో భాగంగా శనివారం వాలీబాల్ క్రీడలు జనగామ జిల్లాలోని 12మండలాల నుంచి మొత్తం 25టీములు పాల్గొన్నాయి. క్రీడాకారులు దాదాపు 200మంది, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పదిమంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోరిసింగ్, గంగిశెట్టి మనోజ్‌కుమార్, ఈశా ఫౌండేషన్ సభ్యులు జలజ, జ్యోతి, రవిచందర్, శ్రీప్రియ, అనిల్, రోహిత్, రూప, ప్రణవ్, మోహినోద్దీన్, రణధీర్, గాయత్రి, సంతోష్, మహేశ్వరి, అనంతలక్ష్మీ, భారతి సోని, శ్రీలత, సాయిరత్న పాల్గొన్నారు.

## శివాలయ అభివృద్ధికి సహకరిస్తా

### ఎంపి బలరాంనాయక్

*గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త*

గూడూరులోని కాకతీయుల కాలం నాటి అతి పురాతన శివాలయ సమగ్ర అభివృద్ధికి అవసరమైన రీతిలో తాను సహకరిస్తానని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ హామీ ఇచ్చారు. శివాలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్తీక పౌర్ణమి వేడుకల్లో ఆయన స్వయంగా పాల్గొని మాట్లాడారు. ఆలయాన్ని సందర్శించిన ఎంపికి ఆలయ అర్చకులు, కమిటీ ప్రతినిధులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకున్న బలరాంనాయక్ శివలింగానికి అభిషేకాలు నిర్వహించి భక్తి పారవశ్యంతో శివలింగంపై మోకరిల్లారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దీపోత్సవ వేడుకలను ఆయన దీపాలు వెలిగించి ప్రారంభించారు. వేల సంఖ్యలో ఒక్కసారిగా భక్తులు దీపాలను వెలిగించడంతో దీపోత్సవ కాంతులతో ఆలయ ప్రాంగణం మెరిసిపోయింది. ఈ వేడుక భక్తులకు కనువిందు చేసింది. ఈ సందర్భంగా అక్కడే కళ్యాణమండపంలో జరిగిన శివపార్వతుల కళ్యాణోత్సవంలో ఎంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడారు. మొదటి నుండి గూడూరు పట్ల తనకెంతో అభిమానం ఉందని, తనను ఆదరించి సహకరించిన గూడూరు వాసులకు



తనవంతు సహాయసహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. సనాతన శివాలయ అభివృద్ధి కొరకు రూ.60 లక్షల నిధులు ప్రభుత్వం నుండి వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఈ నిధులతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని కమిటీ ప్రతినిధులను ఎంపి కోరారు. కార్తీకపౌర్ణమి వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జ్వాలా తోరణాన్ని రగిలించే కార్యక్రమాన్ని ఆయన కాగడాతో వెలిగించి ప్రారంభించారు. కళ్యాణోత్సవం తర్వాత ఆది దంపతులను ఊరేగించిన పల్లకిని ఆయన మోసారు. ఆలయంలో జరిగిన ఈ వేడుకల్లో ఎంపి సుమారు రెండు గంటలపాటు గడిపి సందడి చేసారు. ఈ వేడుకల్లో కమిటీ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, సభ్యులు గాదె సాగర్, పెసరి శివ, బీరం సురేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఇంకా అనేకమంది ఆలయ సేవకులు పాల్గొన్నారు.




## 'నాస్' లో ఉత్తమ ఫలితాల కోసం సిద్ధం చేయాలి

*గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త*



జాతీయ స్థాయిలో మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఎన్ఎఎస్ (నాస్) పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని జిల్లా ఎకడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ కోరారు. గూడూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. నాస్ పోటీ పరీక్షలకు సంబంధించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. నాస్ మాక్ టెస్టులను సక్రమంగా నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాల రికార్డులను నిర్వహించాలని కోరారు. మాక్ టెస్టులను క్రమం తప్పకుండా నిర్వహించడం వల్ల నాస్ సర్వేలో మంచి ఫలితాలను సాధించవచ్చని, ఈ ఫలితాల్లో మానుకోట జిల్లాను ముందుంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆజాద్ కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇల్లు వదిలి వెళ్లే వారు జాగ్రత్త

*కేసముద్రం, నవంబర్ 16, ప్రభాతవార్త*

ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే వారు దొంగతనాలకు తావివ్వకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య సూచించారు. కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఎస్ఐ మురళీధర్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు తాళం చెవులు ఇంటి దగ్గరే పెట్టి వెళ్లవద్దని, ఇలా చేయడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. విలువైన ఆభరణాలు, నగదు, ముఖ్యమైన పత్రాలు ఇళ్లలోని బీరువాల్లో ఉంచి ఇంటికి తాళం వేసి తాళంచెవులు ఇంటి గుమ్మాలపై లేదా చుట్టు పక్కల ఆవరణలో పెట్టకుండా వాటిని విధిగా తమ వెంటనే తీసుకువెళ్లాలని సూచించారు. తాళంచెవిలు ఇంటి వద్దే అందుబాటులో ఉంచి వెళితే దొంగలకు సులువుగా చోరీలకు పాల్పడే అవకాశం మనమే ఇచ్చినట్లవుతుందన్నారు. బీరువాల తాళాలు కూడా




తమ వెంటే తీసుకువెళ్లాలి తప్ప మంచం పరుపుల కింద, తలగడల కింద అందుబాటులో ఉంచి వెళ్లవద్దన్నారు. ప్రయాణాలు చేసేటపుడు తమ ఆభరణాలు సంచుల్లో, బ్యాగుల్లో ఉంచుకొని ప్రయాణం చేయవద్దని అన్నారు. సుదూర ప్రాంతాలకు, యాత్రలకు వెళ్లే వారు తమ ఇంటి చుట్టుపక్కల వారికి చెప్పి వెళ్లాలని వారు సూచించారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎంపి

*కేసముద్రం, నవంబర్ 16, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయాన్ని మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. తన నియోజకవర్గ ప్రజలందరిపై అయ్యప్పస్వామి చల్లని చూపులు, ఆశిస్సులు ఉండాలని వేడుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎంపి వెంట నాయకులు అల్లం నాగేశ్వర్‌రావు, రావుల మురళి, ఏదెళ్ల యాదవరెడ్డి, మేకల వీరన్నయాదవ్, హెచ్ వెంకటేశ్వర్లు, వంశీనాయక్, తోట వెంకన్న, కురెల్లి సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, రఫీఖాన్, ఎల్లగౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్షా కేంద్రల వద్ద 144 సెక్షన్

*హన్మకొండ బ్యూరో; ప్రభాత వార్త నవంబరు 16:*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించాబడే గ్రూప్ 3 పరీక్ష కేంద్రల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఓ ప్రకటనలో తెలిపారు. రేపటి నుండి రెండు రోజుల పాటు కమిషనరేట్ పరిధిలో 127 కేంద్రాల్లో నిర్వహించబడే గ్రూప్ 3పరీక్షలను సజావుగా నిర్వహించేందుగాను 17,18 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో వుంటుంది. ఈ సందర్భంగా సభలు, సమావేశాలు, ర్యాలీ, ఊరేగింపులు, ధర్నాలు నిషేదించబడ్డాయి.అలాగే పరీక్షా కేంద్రల పరిసరాల్లోని పరీక్ష జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయల్సి వుంటుందని ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు

## సెక్యులర్ పార్టీ బీఆర్ఎస్ మాత్రమే రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్

*నవంబర్ 16, ప్రభాతవార్త బాలసముద్రం :*

సెక్యులర్ పార్టీ బిఆర్ఎస్ మాత్రమే అని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ అన్నారు. శనివారం మధ్యాహ్నం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంతియాజ్ మైనార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీ ఒకటేనని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీ రుణాలు మాయమయ్యాయి అని అన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన మైనార్టీ రుణాలను సైతం కాంగ్రెస్ నిలిపివేసిందని ఆరోపించారు. మహిళలకు కుట్టు మిషన్లు అందజేసే కార్యక్రమాన్ని సైతం ఎగవేసిందని అన్నారు మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేయడం, హక్కులను కాపాడడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు రానున్న రోజుల్లో మైనారిటీలు పోరుబాట పడతారని అన్నారు కాళోజీ కళాక్షేత్రం పేరుగు ఉర్దూలో సైతం అధికారికంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మైనార్టీలు సాధించుకున్న షాది ఖానా నిర్మాణం ఎందుకు ప్రారంభించ్లడ లేదని ప్రశ్నించారు మైనార్టీల మేలుకోరేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు కార్యక్రమం లో నయీముద్దీన్, సయ్యద్ మసూద్, ఇస్మాయిల్, ఖలీల్, తస్లీమ్, గౌస్ ఖాన్, అహ్మద్, అబిద్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ 2 డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన

*నవంబర్ 16 ప్రభాతవార్త*

బాలసముద్రం :టీ జి ఎస్ ఆర్ టి సి వరంగల్ టిడిపిలో శనివారం మధ్యాహ్నం ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ జరిగింది డిపోలో అత్యధిక ఆదాయం, అత్యధిక ఇంధన పొదుపు తీసుకువచ్చిన కార్మికులను అభినందిస్తూ వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న ప్రశంసాపత్రాలను వారికి అందజేశారు. ప్రతి ఒక్క కార్మికుడు వరంగల్ 2 డిపోను రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయం, అత్యధిక ఇంధన పొదుపు అవార్డులు తీసుకువచ్చే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న , ఎం ఎఫ్ అమల తో పాటు డిపో లో అవార్డ్స్ పొందిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుర్రం సంజయ్ ఇటీవల గూడూరులోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. మృతుడి తల్లిదండ్రులను, సోదరుడిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయమందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ సంజయ్ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా తోడుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బుడిగె సతీష్‌గౌడ్‌తో పాటు మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, భూపతి శ్రీను, జున్నూరు వెంకన్న, కుమారస్వామి, కారింగుల శ్రీను, హరికృష్ణ, బొల్లి సారయ్య, రవి, కీర్యా తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణి చేసిన లయన్స్‌క్లబ్

*కేసముద్రం, నవంబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని విలేజ్ కేసముద్రంలో లయన్స్‌క్లబ్ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణి చేసారు. క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ రేపూరి రమణారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 30 మందికి దుప్పట్లు పంపిణి చేసారు. చలికాలంలో తనకు దుప్పట్లు పంపిణి చేయడం పట్ల వాటిని అందుకున్నవారు లయన్స్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పూర్వ, ప్రస్తుత ప్రతినిధులు చిర్ర యాకాంతంగౌడ్, ఎర్నం శ్రీరాములు, రావుల నవీన్‌రెడ్డి, లక్కాకుల సత్యనారాయణ, బెజ్జం ప్రేమ్‌కుమార్, మారం సమ్మిరెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శివ, భరత్, అశోక్, శ్రీహరి, వెంకటేష్ పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షకు సర్వం సిద్ధం

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,నవంబర్16,(ప్రభాతవార్త):*

నేడు జిల్లావ్యాప్తంగా జరిగే గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 21పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా 7592మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు 21, రూట్ ఆఫీసర్లు 6, జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు 24, ఫ్లయింగ్ స్క్వాడ్ 10, ఐడెంటిఫికేషన్ అధికారులు 86మంది విధులు నిర్వహిఁచనున్నట్లు తెలిపారు. పరీక్షలు జరిగే పాఠశాలలు, కాలేజీలకు లోకల్ హాలిడే ప్రకటించినట్లు తెలిపారు. పరీక్షకేంద్రాల్లో నిరంతరం విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగవైకల్యం ఉన్న వారికి గ్రౌండ్ ఫ్లోర్‌లో, స్క్రైబ్ అవసరం ఉన్న వారికి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష పత్రాలు తరలించే సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అధికారులు సరైన సమయంలో బయోమెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్స వ్‌టోప్పో, వీరబ్రహ్మచారి, రిజినల్ కోఆర్డినేటర్ బలరామనాయక్, ఆర్డీవో కృష్ణవేణి, గ్రూప్-3 ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం

## -అర్హతలేని టీచర్లతో విద్యాబోధన
## -అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు
## -చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ, ఇతర అధికారులు



*బయ్యారం,నవంబర్16,(ప్రభాతవార్త):*

బయ్యారం మండలంలో ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలు అనుమతులు లేకుండా జిల్లా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లో ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పాఠశాల అనుమతి ఒక పేరు మీద, కొనసాగేది మరో పేరుతో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నారు. అర్హత లేని టీచర్లతో పాఠశాలలు నిర్వహించడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు అనుమతి కావాలంటే మౌలిక వసతులు, ఆటస్థలం, మంచి వెలుతురు, గాలి ఉండే గదుల నిర్మాణాలు, అర్హత కలిగిన టీచర్లు ఉంటేనే జిల్లా విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు జారీ చేయాలి. మండలంలోని పాఠశాలలకు సరైన అనుమతులు, ప్రమాణాలు లేవని ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఫిట్‌నెస్ లేని వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు. వాహనాలకు సరైన ధృవపత్రాలు లేకుండా, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా అధికారులతో కుమ్మక్కై పాఠశాలలను నడిపిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు కూడా పాఠశాలలకు చెందిన వాహనాలపై దృష్టిపెట్టడంలేదంటే వీరు ఎవరేవరిని ప్రభావితం చేస్తున్నారనేది స్పష్టంగా అర్థమవుతుంది. మండలంలోని ఐదు ప్రైవేట్ పాఠశాలల్లో బోధనా సిబ్బందికి కనీస విద్యార్హత లేకుండా పదోవతరగతి, ఇంటర్మీడియెట్ చదివిన వారిని నియమించుకొని నెలకు 7,8వేల రూపాయలు వేతనాలు ఇస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద పెద్దఎత్తున ఫీజుల వసూలుకు పాల్పడుతున్నారని పలువురు అంటున్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఆధార్ అనుసంధానం చేసి మండల విద్యాధికారికి సమాచారం ఇవ్వాల్సి ఉండగా అవేమీ నమోదు చేయకుండా గుట్టుచప్పుడు కాకుండా పాఠశాలలను కొనసాగిస్తున్నారు. వీటన్నింటిని తనిఖీ చేయాల్సిన విద్యాశాఖ అధికారులు సరైన సిబ్బంది లేక పర్యవేక్షణ కరువై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా తయారైంది. మరికొంత మంది విద్యార్థులు సంబంధిత పాఠశాలలో చదువకుండానే డబ్బులు తీసుకొని చదువుకున్నట్లు పత్రాలు జారీ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పాఠశాల అనుమతి తీసుకున్న యాజమాన్యాలు రిజిస్టర్‌లలో విద్యార్థుల అడ్మిషన్‌ల వివరాలను నమోదుచేయడంలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫిట్‌నెస్ లేని బస్సులతో విద్యార్థులు ప్రమాదానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**-మండల విద్యాశాఖ అధికారి వివరణ:దేవేంద్రచారి**

బయ్యారం మండల విద్యాశాఖ అధికారి దేవేంద్రచారిని వివరణ కోరగా మండలంలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు, బోధనా ఉపాధ్యాయుల సమాచారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలని అలా లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు.



# టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు అంతా సిద్ధం.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

*ములుగు జిల్లా ప్రభాత వార్త.*

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 9 సెంటర్లను ఏర్పాటు చేయగా మొత్తము 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజం ౼వుతున్నారని, 750మంది పురు షులు,1422 మహిళలు, ఒక్కరు ట్రాన్స్ జెండర్ అభ్యర్థి కూడా పరీక్షకు హాజర వుతున్నారన్నారు. పరీక్షలు పగడ్బందీ నిర్వహణకు నోడల్ ఆఫీసర్,రీజినల్ కోఆర్డినేటర్,పోలీస్ నోడల్ ఆఫీసర్ ఇద్దరు రూట్ ఆఫీసర్స్, ఆరుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపరెంట్లు, అబ్జర్వర్లు,డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు,ప్రెస్కింగ్ స్టాఫ్,పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. దీనితోపాటు జిల్లా కలెక్టరేట్లో మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశామని తెలియజేశారు.పరీక్ష రాసే అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ తీసుకొని రావలసి ఉంటుందని తెలిపారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా మొబైల్ ఫోన్స్, బ్లూటూత్, క్యాలిక్యులేటర్, గడియారాలు, ఆభరణాలు,షూస్, టోపీ మొదలగునవి తీసుకుని రావద్దని సూచించారు. మూడు పేపర్లు గల ఈ పరీక్ష 17వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 వరకు మొదటి పేపర్, మధ్యాహ్నము 3.00 నుండి 5.30 మధ్యాహ్నం రెండవ పేపర్ ఉంటుంది.18వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 మధ్యాహ్నం మోడల్ పేపర్ ఉంటుంది. అభ్యర్థులు ఉదయం పేపర్ కు 8.30 నుండి 9.30 మధ్యన, మధ్యాహ్నం పేపర్1.30 నుండి 2.30 మధ్యన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడునన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉదయము 9.30 తర్వాత మధ్యాహ్నము 2.30 తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని తెలిపారు. అభ్యర్థులు దీనిని గమనించి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. అంతే కాకుండా, పరీక్షా కేంద్రాలలో తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష సమయం నకు హాజరగుటకు ప్రత్యేకంగా హనుమకొండ నుండి 4, ఏటూరు నాగారం నుండి 4 బస్సులు అదనంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అదేవిధంగా పోలీస్ శాఖ పూర్తిగా బందోబస్తును నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిపరీక్ష కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రానికి ఏర్పాటు చేయాలని సూచించారు.పరీక్ష కేంద్రంలో 144 సెక్షన్ విధిస్తూ మూడు కిలోమీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.



# 18న ప్రజావాణి కార్యక్రమం రద్దు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, నవంబరు 16 (ప్రభాతవార్త) :*

ఈనెల 18న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన, గ్రూప్-3 పరీక్షలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేపథ్యంలో ఆయా కార్యక్రమాలలో వివిధ శాఖల అధికారులు విధులు నిర్వర్తిస్తున్నందున ఈనెల 18న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# బొగ్గు రవాణా టిప్పర్లతో ఎదురవుతున్న ఇబ్బందులు

*నడికూడ,(ప్రభాతవార్త):*

పరకాల హుజురాబాద్ రహదారిలో బొగ్గు రవాణా టిప్పర్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటి అతి వేగంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.టిప్పర్లను అతి వేగంగా నడపడంతో టిప్పర్‌పై కప్పిన టార్పలిన్లు గాలికి లేగసి బొగ్గు రోడ్డు మీద పడిపోతుంది.రహదారిలోని గ్రామాల కూడళ్లలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల వద్ద బ్రేకులు వేసినపుడు బొగ్గు కింద పడి బొగ్గు చూరలాగ మారి వాహనాల వెళ్లేటపుడు విపరీతమైన నల్లటి డస్ట్ వస్తుంది.దీంతో పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని అక్కడి స్థానికులు ఆందోళన చెందుతున్నారు.అంతే కాకుండా వాటి వెనకాల వెళ్లే వాహనాల అద్దాల మీద కూడా పడుతుందని వాహనదారులు చెబుతున్నారు.నియంత్రించాల్సి న సంబందిత అధికారులు పట్టించుకోకపోవడంతో టిప్పర్లను అతి వేగంగా నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.సంబందిత అధికారులు స్పందించి బొగ్గు రవాణా టిప్పర్ల వేగాన్ని నియంత్రించి ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



